Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10

గురువారం, జూన్ 26, 2025
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD



## రోదసిలోకి శుభాన్షు శుక్లా రెండో భారతీయునిగా రికార్డు

# 3 నెలల్లో స్థానిక ఎన్నికలు

**30రోజుల్లో వార్డుల విభజన పూర్తి చేయాలి**
**హైకోర్టు ధర్మాసనం కీలక తీర్పు పదవీకాలం**
**ముగిసినా ఎన్నికలు నిర్వహించడం లేదంటూ**
**పిటిషన్లు విచారించిన న్యాయస్థానం**
**స్థానికసంస్థల్లో బిసి రిజర్వేషన్ల ప్రక్రియ చేపట్టాల్సిఉందని ప్రభుత్వం వాదన**
**ఇందుకు నెల రోజుల సమయం కావాలని అభ్యర్థన**
**ప్రభుత్వం క్లియరెన్స్ ఇస్తే 2 నెలల్లో ఎన్నికలు నిర్వహిస్తామన్న ఇసి**



హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీలకు సెప్టెంబర్ 30లోగా ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు బుధవారం తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు కాపీ అందిన 30 రోజుల్లో రిజర్వేషన్లు ఖరారు చేయాలని సర్కారుకు స్పష్టం చేసింది. అప్పటి నుంచి 60 రోజుల్లో రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ) ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపింది. గత పంచాయతీల కాల పరిమితి ముగిసి 14 నెలలు దాటిందంటూ, అయితే ఇప్పుడు 'ఆలస్యం'పై మెరిట్స్‌లోకి వెళ్లడం లేదని హైకోర్టు పేర్కొంది. పంచాయతీ ఎన్నికలు వెంటనే నిర్వహించాలని కోరుతూ నల్లగొండ జిల్లా మల్లేపల్లి సర్పంచ్ పార్వతి, కుర్మపల్లి సర్పంచ్ శ్రీనివాస్, జనగాం జిల్లా కాంచనపల్లి సర్పంచ్ విజయ, నిర్మల్ జిల్లా తల్వేద సర్పంచ్ అనిల్‌కుమార్, కరీంనగర్ జిల్లా చంగర్ల సర్పంచ్ వేణుగోపాల్, నిజాయతీగూడెం సర్పంచ్ మురళీధర్ హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై విచారణ చేపట్టి ఆయా పక్షాల వాదనల అనంతరం గతంలో తీర్పు రిజర్వు చేసిన జస్టిస్ టి.మాధవీదేవి బుధవారం తీర్పు వెలువరించారు.

**'ఆలస్యం' జోలికి వెళ్లాలనుకోవడం లేదు..**

'గ్రామ పంచాయతీల పదవీకాలం 2024 జనవరి 31తో ముగిసింది. రాజ్యాంగం ప్రకారం పదవీకాలం ముగిసేలోపే ఎన్నికలపై ఎస్ఈసీ నిర్ణయం తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్నికలు నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలి. ఆ మేరకు పిటిషనర్ల వాదన ఆమోదయోగ్యం. పంచాయతీల పదవీకాలం ముగిసి 14 నెలల కంటే ఎక్కువ సమయమే గడిచింది. అయితే ఆలస్యం సమర్థనీయమా.. లేదా.. అనే అంశాల్లోకి ప్రస్తుతం వెళ్లదలుచుకోవడంలేదు. వార్డు సభ్యులు, సర్పంచుల సీట్ల రిజర్వేషన్లు సహా ఎన్నికల ప్రకియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం సముచితమని కోర్టు భావిస్తోంది. అయితే ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఐదు దశల ప్రక్రియను పూర్తి చేసేందుకు కనీసం 20 రోజులు అవసరమని

(మిగతా 2వ పేజీలో)

# అంతా మీ ఇష్టమేనా?




**::: సీఎం రేవంత్**

**ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ ఎందుకు ఆపుతున్నారు..**
**పాత ఫీజులతో ఇవ్వాలన్నా.. లెక్క చేయరెందుకు?**
**ఉన్నత విద్యామండలితో పంచాయితీ ఏంటి**
**వాళ్లూ.. మీరూ కూర్చొని మాట్లాడుకోండి**
**విద్యాశాఖ, సాంకేతిక విద్య అధికారులపై సీఎం మండిపాటు**
**వ్యక్తిగత ప్రతిష్ట మానుకొని కలిసి పనిచేయాలని సూచన**
**విద్యాశాఖ పనితీరుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష**

హైదరాబాద్: ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌కు అధికారులే అడ్డ పడుతున్న తీరుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది. అధికారుల సమన్వయలోపంతో ప్రభుత్వం ఇరకాటంలో పడుతోందని ఆయన అన్నట్టు సమాచారం. అసలు ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌ను ఎందుకు ఆపుతున్నారో చెప్పా లని అధికారులను నిలదీసినట్టు తెలిసింది. విద్యాశాఖ ఉన్నతాధికారులతో సీఎం బుధవారం సమీక్షించారు. ముఖ్యంగా సాంకేతిక విద్యామండలి, విద్యాశాఖ ముఖ్య అధికారుల పనితీరుపైనే సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ సందర్భంగా అధికారుల మధ్య కొనసాగుతున్న కోల్డ్‌వార్‌పై సీఎం సీరియస్ అవ్వడంపై అధికారవర్గాల్లో చర్చ జరుగుతోంది. విశ్వసనీయంగా తెలిసిన ప్రకారం... సమావేశంవివరాలు ఇలా ఉన్నాయి. పాత ఫీజులతోనే కౌన్సెలింగ్ చేపట్టాలని గతంలో ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. దీనిని దృష్టిలో ఉంచుకునే ఉన్నత విద్యామండలి త్వరలో కౌన్సెలింగ్ చేపడతామని వెల్లడించింది. ఈ నేపథ్యంలో సాంకేతిక, ఉన్నతవిద్య అధికారులు అడ్డుపడటం

(మిగతా 2వ పేజీలో)



## ఐఎఎస్ అధికారి అరవింద్‌కు ఎసిబి నోటీసులు



## 'ఎమర్జెన్సీ రోజుల్లో ఆర్ఎస్ఎస్ ప్రచారక్'.. గతం గుర్తు చేసుకున్న ప్రధాని మోదీ

## నేటి నుంచి బోనాలు



### కాజీపేట ఆర్ఎంయూలో
## మెమూ రైళ్ల కోచ్‌ల ఉత్పత్తి



రైల్వే ప్రయాణాన్ని మరింత సులభతరం చేసే లక్ష్యంతో కొత్తతరం మైన్‌లైన్ ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్ (మెమూ) రైళ్లను త్వరలోనే ప్రవేశపెట్టనున్నట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డికి చెప్పారు. దాదాపుగా 16 నుంచి 20 కోచ్‌లు ఉండే మెమూ రైళ్లను తెలంగాణలోని కాజీపేట రైల్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ (ఆర్ఎంయూ) ఉత్పత్తి చేయనున్నట్లు వెల్లడించారు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి

(మిగతా 2వ పేజీలో)




### అన్నారం, మేడిగడ్డకు
# మరమ్మతులు

**పునరుద్ధరణ పనులు వారానికోసారి సమీక్ష.. బనకచర్లపై న్యాయపోరాటం**
**ఈ నెల30న ప్రజాభవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్**
**త్వరలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు పూడికతీత పనులు**
**నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి**

హైదరాబాద్ : ఎపి రాష్ట్ర ప్రభు త్వం ప్రతిపాదించిన గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టును చట్టపరంగా అడ్డుకుంటామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. తెలంగాణా రై తాంగం ప్రయోజనాలకే రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. బుధవారం జలసౌధలో నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష సమావేశాన్ని

(మిగతా 2వ పేజీలో)

## నేడు లాసెట్, పిజిఎల్‌సెట్ ఫలితాలు



హైదరాబాద్ : రాష్ట్రంలో న్యాయవిద్యలో ప్రవేశాలకు శుక్రవారం నిర్వహించిన టిజి లాసెట్, పిజిఎల్‌సెట్ ఫలితాలు బుధవారం(జూన్ 25) విడుదల కానున్నాయి. మధ్యాహ్నం 3.30 గంటలకు ఉన్నత విద్యామడలి ఛైర్మన్ వి.బాలకిష్టారెడ్డి, ఇతర అధికారులు లాసెట్, పిజిఎల్‌సెట్ ఫలితాలను విడుదల చేయనున్నారు. ఈ నెల 6వ తేదీన నిర్వహించిన లాసెట్, పిజిఎల్‌సెట్ పరీక్షకు 57,715 మంది దరఖాస్తు చేసుకోగా, 45,609 మంది హాజరయ్యారు. ఈ నెల 10న లాసెట్, పిజిఎల్‌సెట్ పరీక్షకు సంబంధించిన ప్రాథమిక కీ విడుదల చేసి, వాటిపై అభ్యంతరాలు స్వీకరించారు. బుధవారం ఫలితాలు విడుదల చేయనున్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం

గురువారం,
జూన్ 26, 2025

## 3 నెలల్లో స్థానిక ఎన్నికలు

రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. దీన్ని పరిగణనలోకి తీసుకుని సెప్టెంబర్ 30లోగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశిస్తున్నాం..' అని న్యాయమూర్తి తెలిపారు.

**ఇరుపక్షాల వాదనలు ఇలా..**

అంతకుముందు ప్రభుత్వం తరఫున ఏఏజీ ఇమ్రాన్‌ఖాన్ వాదనలు వినిపిస్తూ.. 'ఎన్నికల ప్రక్రియలో 5 దశలు ఉండగా, 3 దశలు ఇప్పటికే పూర్తయ్యాయి. మరో రెండు దశలను 20 రోజుల్లో పూర్తి చేస్తాం. పంచాయతీలకు ఎన్నికల నిర్వహణ విషయంలో ఎస్ఈసీకి సహకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అయితే బీసీ కులాల వారీగా రాజకీయ వెనుకబాటుతనాన్ని గుర్తించే ప్రక్రియకు కొంత సమయం పట్టింది. ఇప్పుడు డేటా సిద్ధంగా ఉంది..' అని చెప్పారు. ఎస్ఈసీ తరఫున సీనియర్ న్యాయవాది జి.విద్యాసాగర్ వాదనలు వినిపిస్తూ.. 'బీసీ రిజర్వేషన్లను ఖరారు చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. రిజర్వేషన్లు తేలకుండా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సొంతంగా ఎన్నికల నిర్వహణపై మేం నిర్ణయం తీసుకోలేం. ఎన్నికల ప్రక్రియకు సర్కార్ అంగీకరించిన నాటి నుంచి మాకు రెండు నెలల సమయం అవసరం..' అని నివేదించారు. పిటిషనర్ తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. 'ఐదేళ్ల వ్యవధి ముగిసేలోపు పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకపోవడం రాజ్యాంగ విరుద్ధం. ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి ఎన్నికలు నిర్వహిస్తామని గత అక్టోబర్‌లో రాష్ట్ర ప్రభుత్వం కోర్టుకు హామీ ఇచ్చింది. ఆ హామీని నిలబెట్టుకోలేదు. ఎస్ఈసీ మౌన ప్రేక్షకుడిలా వ్యవహరిస్తోంది..' అని విమర్శించారు.

## కాజీపేట ఆర్ఎంయూలో
## మెమూ రైళ్ల కోచ్‌ల ఉత్పత్తి

ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో తెలంగాణకు సంబంధించిన వివిధ రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై చర్చ జరిగింది. ఈ చర్చల వివరాలను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మెమూ రైళ్లు, గ్రామీణ ప్రాంతాలు, సెమీ-అర్బన్ ప్రాంతాలను అనుసంధానించడంలో మరీ ముఖ్యంగా పండగల సమయంలో ప్రయాణీకులకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. రూ.716 కోట్లతో కాజీపేటలోని రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. 2026 జనవరి నాటికి ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకెళుతున్నట్లు వివరించారు. 2026 మే నుంచి ఈ కేంద్రం ద్వారా రైలు కోచ్‌ల ఉత్పత్తి ప్రారంభం అవుతుందని ఆ ప్రకటనలో వెల్లడించారు.

## ఐఏఎస్ అధికారి
## అరవింద్‌కు ఏసిబి నోటీసులు

ఫార్ములా..ఈ కార్ రేస్ కేసులో జూలై 1న విచారణకు హాజరుకావాలని సీనియర్ ఐఎఎస్ అధికారి అరవింద్‌కుమార్‌కు బుధవారం ఎసిబి నోటీసులు జారీ చేసింది. అప్పటి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ముఖ్య కార్యదర్శిగా ఉన్న అరవింద్ కుమార్ ఈ కేసులో ఏ2 నిందితునిగా ఎసిబి నమోదు చేసిన విషయం తెలిసిందే. అరవింద్ కుమార్ ప్రస్తుతం సెలవులో ఉన్నారు. ఈ నెలాఖరు వరకు ఆయన సెలవులో ఉండటంతో జూలై 1న విచారణకు హాజరుకావాల్సిందిగా ఎసిబి నోటీసు జారీ చేసింది. తన కూతురు కాన్వకేషన్ కార్యక్రమానికి హాజరు కావడం కోసం ఆయన యూరప్ వెళ్ళారు. ఫార్ములా ఈ రేస్ కార్ నిర్వహణా ఒప్పందంలో ప్రజాధనం దుర్వినియోగం జరిగిందన్న ఆరోపణలపై జనవరిలో ఎసిబి విచారణ చేపట్టింది. ఆ తర్వాత ఇడి కూడా రంగంలోకి దిగిన విషయం తెలిసిందే. కాగా ఐదు నెలల విరామం తరువాత ఈ నెల 16వ తేదీన అప్పటి మున్సిపల్‌శాఖ మంత్రి కెటిఆర్‌ను ఎసిబి విచారించింది. ఈ కేసులో ఐఎఎస్ అధికారి అరవింద్ కుమార్ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా ఎసిబి కెటిఆర్‌ను విచారించింది. అలాగే ఈ కేసులో ఎసిబి అధికారులు ఈ కార్ నిర్వహణకు సంబంధించిన ఆర్థిక శాఖ అనుమతులు, నియమ నిబంధనలు, స్పాన్సర్ల వివరాలు తదితర అంశాలపై కీలక సమాచారం సేకరించింది. ఈ నేపథ్యంలో అరవింద్ కుమార్‌కు తాజాగా నోటిసులు ఇవ్వడంతో ఈ కేసులో ఎసిబి వేగం పెంచినట్టు అయింది. ఇటీవల కెటిఆర్ నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా అరవింద్ కుమార్‌ను ఎసిబి విచారించనున్నట్టు సమాచారం.

## అన్నారం, మేడిగడ్డకు మరమ్మతులు

నిర్వహించారు. ఈ సందర్భంగా బనకచర్ల ప్రాజెక్ట్ తో తెలంగాణ ఏర్పడనున్న ముప్పును 19న కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్.పాటిల్ కు సిఎం రేవంత్, తాను పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ద్వారా వివరించినట్లు తెలిపారు. ఎపి సర్కారు ఇచ్చే బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించిన ప్రీ- ఫిజిబిలిటీ నివేదికను ఆమోదించవద్దని స్పష్టంగా చెప్పినట్లు వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పాటిల్ ఎపి ప్రభుత్వం సమర్పించిన నివేదికను ఆమోదించ లేదని, త్వరలోనే అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు మంత్రి తెలిపారు.

**ఈనెల 30న ప్రజాభవన్‌లో పిపిపి**

గత పదేండ్ల పాలనలో పుట్టుకొచ్చిన గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టు నిర్మిస్తే తెలంగాణ ప్రయోజనాలకు జరిగే నష్టంపై ఈ నెల 30వ తేదీన సాయంత్రం మూడు గంటలకు ప్రజా భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్(పిపిపి) ఏర్పాటుచేశామని మంత్రి ఉత్తమ్ తెలిపారు.

**టన్నెల నిపుణుల నియామకం**

ఎస్ఎల్‌బిసి టన్నల్ పునరుద్దరణ పనులకు ప్రభుత్వం చిత్తశుద్దితో ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పునరుద్ఘాటించారు. శ్రీశైలం ఎడమ కాలువ (ఎస్ఎల్‌బిసి) పునరుద్ధరణ పనుల కోసం అంతర్జాతీయ స్థాయి ఏజెన్సీలతో చర్చించి ప్రతిపాదనలు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. టన్నెల్ నిర్మాణాలలో అపారమైన అనుభవం కలిగిన ఇద్దరు సైనిక అధికారుల సేవలు వినియోగించుకోవాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఇటీవల రోహ్తాంగ్, జోజిలా టన్నెల్ నిర్మాణంలో పనిచేసిన ఆ ఇద్దరు అధికారులను వినియోగించుకుంటా మన్నారు. భారత సైన్యంలో ఇంజినీర్ ఇన్-చీఫ్ గా పనిచేసిన జనరల్ హార్పల్ సింగ్ ను నీటిపారుదల శాఖకు సలహా దారుడిగా ఉండాలని కోరామని, అంతర్జాతీయ స్థాయిలో పేరు గడించిన టన్నెల్ టెక్నాలజీ నిపుణులు కర్నల్ పరిక్షిత్ మెహ్రా వచ్చే జులైలో నీటిపారుదల శాఖలో చేరనున్నారని మంత్రి ఉత్తమ్ తెలిపారు.

**మూడు బ్యారేజిలకు డిజైన్ కన్సల్టెంట్**

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజిల పునరుద్దరణ పనులకు ఎన్‌డిఎస్ఎ డిజైన్ కన్సల్టెం ట్ గా వ్యహారిస్తుందని మంత్రి ఉత్తమ్ తెలిపారు. ఎన్‌డిఎస్ఎ ఇచ్చిన ఆదేశాలను వెంటనే అమలులోకి తీసుకు రావాలని మంత్రి అధికారులను ఆదేశించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటి ఇచ్చిన నివేదికలను మంత్రి ఉత్తమ్ సమీక్షించారు. బ్యారేజిల పునరుద్ధరణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు వీలుగా వారానికోసారి సమీక్ష చేయనున్నట్లు చెప్పారు. కేంద్ర జలసంఘం సూచనలకు అనుగుణంగా పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.

**ప్రాజెక్టుల పూడికతీత పనులు**

రాష్ట్రంలో అనేక జలాశయాలు పూడికతో పూడి పోయి ఉన్నందున 20 నుంచి 25 శాతం మేర నీటిసామర్థ్యం తగ్గిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన జాతీయ మార్గదర్శకాలకు లోబడి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసినట్లు మంత్రి గుర్తు చేశారు. నాగార్జునసాగర్, నిజాంసాగర్ తదితర ప్రాజెక్టుల పూడికతీత పనులపై మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేకంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూడిక తీత పనులను సత్వరం ప్రారంభించాలని, దీనిపై ఎపి ప్రభుత్వానికి కూడా సమాచారం అందించాలని అధికారులను సూచించారు.

# అంతా మీ ఇష్టమేనా?

వివాదానికి కారణమైంది. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి సమావేశంలో ప్రధానంగా ప్రస్తావించినట్టు తెలిసింది.

**ఉన్నత విద్యామండలిపై నిందలెందుకు ?**

ఉన్నత విద్యామండలి నేతృత్వంలో ఇప్పటి వరకూ అనేక ఉమ్మడి ప్రవేశ పరీక్షలను దిగ్విజయంగా నిర్వహించారని, ఎక్కడా ఎలాంటి సమస్యలు రాలేదని సీఎం సమావేశంలో కొనియాడారు. కేవలం ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ విషయం లోనే సమస్య ఎందుకు వస్తుందని అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా 'మండలి అధికారులు ఇష్టానుసారం చేస్తు న్నారు' అంటూ విద్యాశాఖ అధికారులు అనడంపై సీఎం సీరి యస్ అయినట్టు తెలిసింది. వ్యక్తిగత సమస్యలతో విద్యా ర్థులకు అసౌకర్యం కలిగించేలా చేయడం సరికాదని అన్నట్టు సమాచారం. ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డితో తాను స్వయంగా మాట్లాడతానని, ఆయన సంస్కరణలపై పట్టుదలగా ఉన్నారని సీఎం అన్నట్టు తెలిసింది. సాంకేతిక విద్య అధికారుల ప్రమే యం లేకుండా కౌన్సెలింగ్ చేపడతామని ఉన్నత విద్యా మం డలి చెప్పడమే నేరంగా భావించడం సరికాదని సీఎం హిత బోధ చేసినట్టు తెలిసింది. ఇంజనీరింగ్ ఫీజుల నిర్ధారణపై కమిటీ వేయాలనే ప్రభుత్వ ఆలోచన కూడా కౌన్సెలింగ్ జా ప్యానికి కారణమన్న అధికారుల వాదనతో సీఎం ఏకీభవించ లేదని తెలిసింది. అధికారులంతా ఒకసారి కూర్చొని వ్యక్తిగత అంశాలుంటే మాట్లాడుకోవాలని సూచించినట్టు తెలిసింది.

**బడిబాటపై అసంతృప్తి**

బడిబాటపై సీఎం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్టు సమా చారం. ప్రభుత్వ బడుల్లో ఎక్కువ మందిని చేర్చడమే లక్ష్యంగా చేపట్టిన బడిబాట ఆశించిన పురోగతి సాధించలేదని ఆయన అన్నట్టు తెలిసింది. ఉన్నతాధికారులే ఈ కార్యక్రమాన్ని లైట 'గా తీసుకున్నారని, ఇక క్షేత్రస్థాయిలో ఎందుకు స్పందన ఉంటుందని సీఎం అన్నట్టు సమాచారం.

**ప్రభుత్వ బడులను అదనపు కలెక్టర్లు సందర్శించాలి : సీఎం**

ప్రతీజిల్లా అదనపు కలెక్టర్ వారంలో రెండుసార్లు ప్రభుత్వ స్కూళ్లను సందర్శించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. సమావేశ వివరాలపై బుధవారం ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ ఏడాది ప్రైవేట్ పాఠ శాలల నుంచి ప్రభుత్వ స్కూళ్లలో 48 వేల మంది చేరి నట్టు సీఎం తెలిపారు. పెరిగిన విద్యార్థుల సంఖ్యకు అను గుణం గా కొత్త గదులను నిర్మించాలని అధికారులకు చెప్పా రు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు పాఠశాలల్లో వసతులు కల్పిం చాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనం తయారీకి సంబం ధించి గ్యాస్, కట్టెల పొయ్యిల బాధల వంట చేసే మహిళలకు విముక్తి కల్పించాలని, సోలార్ కిచెన్లు ఏర్పాటుపై దృష్టి



పెట్టాలన్నారు. పదో తరగతిలో ఉత్తీర్ణులవుతున్న విద్యార్థుల సంఖ్యకు, ఇంటర్‌లో చేరుతున్న విద్యార్థుల సంఖ్యకు పొంతన ఉండటం లేదని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. వారంతా ఇంటర్‌లో చేరేలా చూడాలన్నారు. ఇంటర్ అనంతరం జీవనో పాధికి అవసరమైన స్కిల్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వడం వల్ల ఉపా ధి అవకాశాలు పెరుగుతాయని సీఎం అన్నారు. ఈ సమా వేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్‌రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగి తా రాణా, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ దేవసేన, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి ఎం.హరిత తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి బోనాలు

గ్రేటర్ హైదరాబాద్ లో తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా, అత్యంత వైభ వంగా, ఇంటిల్లిపాది నిర్వహించుకునే ఆషాడమాస బోనాలు నేటి (జూన్ 26) నుంచి ప్రారం భం కానున్నాయి. జులై 24తో ముగియనున్నా యి. గ్రేటర్ వ్యాప్తంగా అత్యంత ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహిం చేందుకు ఏర్పాట్లు చేయాలని జిహెచ్ఎంసికి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినట్టు అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. హైదరాబాద్ మహానగరంలో ఇంటిల్లిపాది ఆనందోత్సాహాల మధ్య బోనాలను ఘనంగా నిర్వహించేందుకు ఇటు జీహెచ్ ఎంసి, అటు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఏర్పాట్లు చేస్తున్నాయి. జీహెచ్ ఎంసి సుమారు రూ. 20 కోట్లతో నగరంలోని అమ్మవారి ఆలయాలను విద్యుత్ కాంతులతో, పచ్చని తోరణాలు, పూల మాలలతో, రంగురంగుల అలంకరణలతో వైభవంగా అధికారులు తీర్చిదిద్దనున్నట్టు తెలిపారు.

**గోల్కొండ బోనంతో..**

గ్రేటర్ హైదరాబాద్‌లో గోల్కొండలోని అమ్మవారికి తొలిబోనం సమర్పించడంతో ఆషాడమాస బోనాల జాతర ప్రారంభమవుతంది. గోల్కొండలో మొదలై.. లాల్ దర్వాజ బోనాలతో నగరంలో బోనాల జాతరలు ముగుస్తాయి. నేడు గోల్కొడ అమ్మవారికి తొలిబోనం సమర్పించనున్నారు. అందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. నేటి నుంచి 29 తేదీ వరకు నాలుగు రోజులపాటు అమ్మవారి బోనాల జాతర అత్యంత కనుల పండువగా కొసాగుతుంది. వచ్చేనెల జులై 3వ తేది నుంచి 6వ తేది వరకు మరో నాలుగు రోజుల పాటు గోల్కొండలో అమ్మవారికి రెండో పూజతో స్థానికంగా బోనాలు పండుగ జరుపనున్నారు. వచ్చేనెల జులై 13న లష్కర్ (సికింద్రాబాద్) ఉజ్జయినీ మహాకాళీ బోనాల జాతర నిర్వహిస్తారు. జులై 24వ తేదిన గ్రేటర్‌లో బోనాలు ముగియనున్నాయి. హైదరాబాద్ లాల్ దర్వాజ బోనాల ఉత్సవాలు వచ్చే నెల 20వ తేదిన ప్రారంభమై 24వ తేదిన ముగియనున్నాయి. లాల్ దర్వాజ బోనాలతో బోనాల ఉత్సవాలు పూర్తిగా ముగిసినట్టుగా నగర ప్రజలు పాటిస్తూ వస్తున్నారు.

**సీఎంకు ఆహ్వానం..**

సికింద్రాబాద్(లష్కర్) ఉజ్జయినీ బోనాల ఉత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులను ఈపాటికే ఆలయ ప్రతినిధులు, అధికారులు ఆహ్వానించారు. సిఎంతో పాటు రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు గత సోమవారం నాడు ఆహ్వాన పత్రికలను అందజేశారు. సికింద్రాబాద్ బోనాలు జూలై 13, 2025న జరుగనున్నాయి. ఉజ్జయినీ మహాకాళి అమ్మవారి ఆలయంలో అత్యంత ఘనంగా నిర్వహించే ఏర్పాట్లు చేస్తున్నారు.

## రోదసిలోకి శుభాన్షు శుక్లా
### ::: రెండో భారతీయునిగా రికార్డు




న్యూఢిల్లీ: భారత కాలమానం ప్రకారం బుధవారం మధ్యాహ్నం 12 గంటలు దాటి ఒక నిమిషం. అమెరికాలో ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్. పదేపదే వాయిదాల అనంతరం, దేశమంతా ఊపిరి బిగబట్టి మరీ ఎదురుచూస్తున్న చరిత్రాత్మక క్షణాలు ఎట్టకేలకు రానే వచ్చాయి. యాగ్జియం%-%4 మిషన్ వాణిజ్య మిషన్‌ను వెంట తీసుకుని స్పేస్ఎక్స్ ఫాల్కన్%-%9 రాకెట్ నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి దూసుకెళ్లింది. కాసేపటికే యాగ్జియం%-%4 క్యాప్సూల్ రాకెట్ నుంచి విడివడింది. మొత్తమ్మీద 10 నిమిషాల్లోనే భూమికి 200 కి.మీ. ఎగువ కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశించింది. మిషన్ పైలట్‌గా 140 కోట్ల పై చిలుకు భారతీయుల ఆకాంక్షలను మోసుకుంటూ మన వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా (39) సగర్వంగా రోదసిలోకి ప్రవేశించారు. రాకేశ్ శర్మ తర్వాత 41 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం అంతరిక్షంలో అడుగు పెట్టిన రెండో భారతీయునిగా నిలిచారు. మర్చిపోలేని ఆ క్షణాలను రోదసి నుంచే దేశవాసులందరితో పంచుకుని మురిసిపోయారు. 'ప్రియమైన నా దేశవాసులారా! నమస్తే' అంటూ భుజాన త్రివర్ణ పతాకం ధరించి భావోద్వేగానికి లోనయ్యారు. అంతరిక్ష ప్రవేశ యాత్ర అద్భుతంగా సాగిందంటూ సంభ్రమాశ్చర్యాల నడుమ పేర్కొన్నారు. జైహింద్, జై భారత్ అంటూ రోదసి సాక్షిగా నినదించారు. శుభాన్షు స్వస్థలం లఖ్‌నవూ నుంచి ప్రయోగాన్ని ఆద్యంతం వీక్షించిన ఆయన తల్లిదండ్రులు ఆనందాశ్రువులు రాల్చారు. తమ కుమారుడు చరిత్ర సృష్టించాడంటూ పరవశించిపోయారు. కేంద్ర మంత్రివర్గం ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో సమావేశమై శుభాన్షు ఘనతను ప్రస్తుతించింది. దేశపతాకను ఆయన అత్యున్నత స్థాయిలో రెపరెపలాడించారంటూ ప్రశంసించింది. రాజకీయ తదితర రంగాల ప్రముఖులు తదితరుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. అంతరిక్షంలో 28 గంటల ప్రయాణం అనంతరం యాగ్జియం%-%4 మిషన్ భారత కాలమానం ప్రకారం గురువారం సాయంత్రం దాదాపు 4:30 గంటలకు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)తో అనుసంధానం అవనుంది. అనంతరం మరో ముగ్గురు సహచర వ్యోమగాములు మిషన్ కమాండర్, నాసా ఆస్ట్రోనాట్ పెగ్గీ విట్సన్, మిషన్ స్పెషలిస్టులు స్లవోస్ ఉజ్నాన్‌స్కీ విస్నియెవ్‌స్కీ (పోలండ్), టైబర్ కపు (హంగరీ)తో కలిసి శుభాన్షు ఐఎస్ఎస్‌లోకి ప్రవేశిస్తారు. తద్వారా ఈ ఘనత సాధించిన తొలి భారతీయునిగా ఆయన సరికొత్త చరిత్ర సృష్టించనున్నారు. యాగ్జియం%-%4 ఇస్రో, నాసా సంయుక్త మద్దతుతో రూపొందిన వాణిజ్య అంతరిక్ష యాత్ర.

**మిషన్ గ్రేస్ మిస్టర్ శుక్స్**

ఐఎస్ఎస్‌లో ఉన్నంతకాలం శుభాన్షును శుక్స్ అనే సంకేత నామంతో పిలవనున్నారు. అలాగే తమ యాగ్జియం-4 వ్యోమనౌకకు కూడా వ్యోమగాములు నలుగురూ గ్రేస్ అని పేరు పెట్టుకున్నారు. విజయవంతంగా అంతరిక్షంలో చేరిన అనంతరం వారు ఈ మేరకు వెల్లడించారు. "ఓపికతో వేచి చూసేవారికి అంతా మంచే జరుగుతుంది. గ్రేస్ సిబ్బంది తొలి యాత్రను దేవుడు అన్నివిధాలా వెంట ఉండి నడిపించు గాక" అంటూ యాగ్జియం%-%4 బృందానికి స్పేస్ ఎక్స్ శుభాకాంక్షలు తెలిపింది.


**వందేమాతరం నుంచి... 'యూ హి చలా చల్' దాకా**

అంతరిక్ష యాత్రకు బయల్దేరే ముందు భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవడానికి, ప్రశాంతంగా ఉండటానికి వ్యోమగాములు తమకు నచ్చిన సంగీతాన్ని, పాటలను ఆస్వాదించడం ఆనవాయితీ. అలా యాగ్జియం%-%4 యాత్రకు బయల్దేరే ముందు శుభాన్షు హృతిక్ రోషన్ హీరోగా నటించిన 'ఫైటర్' సినిమాలోని తనకెంతో ఇష్టమైన వందేమాతరం పాటను విన్నారు. ఐఎస్ఎస్‌లో ఆస్వాదించేందుకు వీలుగా పలు పాటలతో కూడిన ప్లే లిస్ట్‌ను అంతరిక్షంలోకి తీసుకెళ్లారు. అందులో షారుక్ ఖాన్ నటించిన 'స్వదేశ్' సినిమాలోని సూపర్‌హిట్ రోడ్డు పాట 'యూ హి చలా చల్ రాహీ, కిత్నీ హసీం హై ఏ దునియా (అలా సాగిపో యాత్రికా, ఈ ప్రపంచమెంత అందమైనదో!) తదితర పాటలు అందులో ఉన్నాయి. ప్రయోగానికి ముందు శుభాన్షు ఎక్స్ పోస్టులో ఈ మేరకు వెల్లడించారు. యాదృచ్ఛికంగా స్వదేశ్ సినిమాలో షారుక్ కూడా నాసా సైంటిస్టు కావడం విశేషం.

**చిన్ననాటి కల సాకారం!**

గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా. అంతరిక్షంలో ప్రవేశించి, ఐఎస్ఎస్‌లో అడుగుపెట్టబోతున్న ఆయన పేరు దేశమంతటా మార్మోగిపోతోంది. మానవసహిత అంతరిక్ష యాత్ర దిశగా భరత జాతి కంటున్న ఎన్నో ఏళ్ల కలకు ఎట్టకేలకు రెక్కలు తొడిగిన ఆయన, ఆ క్రమంలో తన చిన్ననాటి కలను కూడా విజయవంతంగా నెరవేర్చుకున్నారు. రాకేశ్ శర్మ అంతరిక్షంలో కాలుమోపిన ఏడాదికి, అంటే 1985లో ఉత్తరప్రదేశ్ రాజధాని లఖ్‌నవూలో శుభాన్షు జన్మించారు. బాల్యంలో ఒక ఎయిర్ షో చూసినప్పటి నుంచే ఆకాశంపై మనసు పారేసుకున్నారు. విమానాలు, వాటి వేగం, వాటి శబ్దాలు తన బుల్లి మనసులో శాశ్వతంగా తిష్ట వేసుకుపోయాయి. పైలట్ కావాలని అప్పుడే తీర్మానించుకున్నారాయన. నేషనల్ డిఫెన్స్ అకాడెమీలో చేరి తన కల నిజం చేసుకున్నారు. 2006లో భారత వాయుసేనలో చేరారు. పదేళ్ల పై చిలుకు కెరీర్‌లో 2 వేల గంటల పైచిలుకు ఫ్లయింగ్ అవర్స్ అనుభవం ఆయన సొంతం. సుఖోయ్%-%30 ఎంకేఐ, మిగ్%-%29తో పాటు జాగ్వార్, డోర్నియర్%-%228 వంటి పలు యుద్ధ విమానాలు నడిపారు. ప్రస్తుతం గ్రూప్ కెప్టెన్‌గా చేస్తున్నారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ నుంచి ఏరోస్పేస్‌లో ఎంటెక్ చేశారు. 2027లో ఉద్దేశించిన గగన్‌యాన్ మిషన్ కోసం 2019లో కేంద్రం ఎంపిక చేసిన నలుగురు ఆస్ట్రొనాట్ల బృందంలో శుభాన్షు ఒకరు. అంతరిక్ష యాత్ర నిమిత్తం తొలుత బెంగళూరులో, తర్వాత రష్యాలో గగారిన్ కాస్మోనాట్ శిక్షణ కేంద్రంలో కఠోరమైన శిక్షణ పొందారు. యాగ్జియం%-%4 మిషన్‌కు పైలట్‌గా కీలక బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఏకాగ్రత, సునిశిత బుద్ధి తిరుగులేనివని సహచర వ్యోమగాములు కూడా కితాబిచ్చారు.

## 'ఎమర్జెన్సీ రోజుల్లో ఆర్ఎస్ఎస్ ప్రచారక్'..
## గతం గుర్తు చేసుకున్న ప్రధాని మోదీ



న్యూఢిల్లీ: నాడు దేశంలో అత్యవసర పరిస్థితులు విధించిన రోజుల్లో తాను ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌గా ఉన్నానని.. నాటి రోజులను ప్రధాని మోదీ గుర్తుచేసుకున్నారు. నాటి నిరసనల్లో కీలకంగా వ్యవహరించిన దేవెగౌడను ప్రధాని ప్రశంసించారు. దేశరాజధాని ఢిల్లీలో బ్లూక్రాఫ్ట్ డిజిటల్ ఫౌండేషన్ 'ది ఎమర్జెన్సీ డైరీస్'ను విడుదల చేసింది. దీనిలో నాటి అత్యవసర పరిస్థితిలో నరేంద్ర మోదీ ప్రారంభ రాజకీయ ప్రతిఘటనలను వివరించారు. నాటి కాలాన్ని అభ్యాస అనుభవంగా అభివర్ణించిన ప్రధాని, నాటి మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడను అత్యవసర పరిస్థితుల వ్యతిరేక ఉద్యమంలో కీలక నేతగా పేర్కొన్నారు. మోదీ తొలి రాజకీయ ప్రయాణాన్ని హైలైట్ చేసిన ఈ పుస్తకంలో.. నాటి ప్రధాని ఇందిరా గాంధీ విధించిన అత్యవసర పరిస్థితులను మోదీ ఏ విధంగా వ్యతిరేకించారో తెలియజేశారు. ఆ సమయంలో మోదీతో కలిసి పనిచేసిన వారి ప్రత్యక్ష అనుభవాలను సేకరించి, ఈ పుస్తకంలో పొందుపరిచారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం, 26 జూన్ 2025



## జూలై 19న గీతం 16వ స్నాతకోత్సవం

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 16వ స్నాతకోత్సవ వేడుకను జూలై 19, 2025న (శనివారం) హైదరాబాదు ప్రాంగణంలోని ప్రతిష్టాత్మక శివాజీ ఆడిటోరియంలో నిర్వహించనున్నట్టు రిజిస్ట్రార్ డాక్టర్ డి. గుణశేఖరన్ బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు.

ఇంజనీరింగ్, మేనేజ్ మెంట్, సైన్స్, ఫార్మసీ, హ్యుమానిటీస్, ఆర్కిటెక్చర్ తో సహా వివిధ విభాగాలలో 2024-25 విద్యా సంవత్సరంలో పట్టభద్రులైన విద్యార్థులు ఈ వేడుకలలో పాల్గొనడానికి అర్హులని ఆయన తెలియజేశారు. అర్హత కలిగిన విద్యార్థులు జూలై 14, 2025వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

మరింత సమాచారం, పేర్ల నమోదు (రిజిస్ట్రేషన్) కోసం విద్యార్థులు గీతం వెబ్ సైట్ www.gitam.eduను సందర్శించాలన్నారు.



## జిన్నారంలో రైతుల సంబరాలు

**ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గ రైతులకు రైతు భరోసా అందించాం**

**తెలంగాణ ప్రభుత్వానికి రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపిన "కాట"**

**భారీ ర్యాలీ, సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాట శ్రీనివాస్ గౌడ్.**

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్‌చెరు నియోజకవర్గంలోని అర్హులైన రైతులకు రైతు భరోసా నిధులు విజయవంతంగా జమ కావడాన్ని పురస్కరించుకుని, జిన్నారం గ్రామంలో రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేసిన

పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యమణి, ఇచ్చిన మాట ప్రకారం పటాన్‌చెరు నియోజకవర్గంలోని ప్రతి అర్హులైన రైతుకు రైతు భరోసా నిధులు అందించామని, కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే నిలబెట్టుకుంటుందన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ లకు రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, KSG యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## పచ్చటి గ్రామాలను మున్సిపాలీటీలుగా మార్చే నిర్ణయం పై ప్రజాభిప్రాయ సేకరణ చేయాలి

**నవ భారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్**



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్చెరు నియోజకవర్గంలో పలు మండలాలను మున్సిపాలిటీ పేరిట రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల గ్రామీణ ప్రాంత ప్రజలకు కష్టాలు తెచ్చిపెట్టే పరిస్థితి నెలకొందని పచ్చటి గ్రామాలను మున్సిపాలీటీలుగా మార్చే నిర్ణయం పై ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని నవ భారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ డిమాండ్ చేయడం జరిగింది పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని అనేక గ్రామాలను మున్సిపాలిటీలుగా మారుస్తూ ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయం సరికాదని ప్రజల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుంటే బావుండేదని మెట్టుశ్రీధర్ అభిప్రాయపడటం జరిగింది గ్రామాలల్లో చిన్న సన్నకారు రైతులు రైతు కూలీలి వ్యవసాయం పై ఆధారపడి జీవిస్తున్నారని గ్రామ పంచాయతీ హోదాను కోల్పోతే గ్రామీణ ఉపాధి హామీ పథకాలు వర్తించవని గ్రామ కంఠం భూములలో ఇంటి నిర్మాణం చేపట్టాలన్న వ్యవసాయ రుణాల విషయంలో వెసులుబాట్లు కోల్పోయే ప్రమాదం ఉందని కాబట్టి ప్రజల అభిప్రాయలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం ముందుకు సాగాలని మెట్టుశ్రీధర్ కోరడం జరిగింది.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ఆత్మకూరు మండలం తుక్కపురం పోసానికుంట గ్రామంలో మాజీ మదర్ డైరీ డైరెక్టర్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, సామ సుధాకర్ రెడ్డి విద్యుత్ షాక్ తో మృతి చెందగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య బుధవారం రోజు తన కుటుంబాన్ని పరామర్శించారు.విద్యుత్ ప్రమాదం ఎలా జరిగిందో తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని చెప్పారు.ఈ సందర్భంగా సామ సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



# ఘనంగా బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి జన్మదిన వేడుకలు

కుత్బుల్లాపూర్ జూన్ 25(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు , శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి జన్మదిన వేడుకలు జగద్గిరిగుట్ట , పాపిరెడ్డి నగర్ లోని తన కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీలకు అతీతంగా రాజకీయ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు , కార్మిక నాయకులు , కార్మికులు పెద్ద సంఖ్యలో వేడుకల్లో హాజరయ్యారు. రవి జన్మదినం సందర్భంగా ప్రత్యేకంగా పలువురు బొకేలతో శాలువాతో సన్మానం చేసి కేక్ కట్ చేసి జ్ఞాపికలను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా మూసాపేట్ మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్ , పగడాల బాబు రావు , జిల్లా గోపాల్, మల్లేష్,పాండు గౌడ్, తుకారాం,ఇనుగంటి రాజు, శ్రీనివాస్, అరుణ్,ఎజాజ్, నరేష్ , మీడియా మిత్రులతో పాటు అనిల్ , సుదర్శన్ , జగన్ , మనోజ్ శ్రీనివాస్ చారి, అభిమానులు, పలువురు రాజకీయ నాయకులు, సంక్షేమ సంఘాల నాయకులు రవి జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్టీయూ రాష్ట్ర కార్మిక





నాయకుడు రవి మాట్లాడుతూ... కార్మికల హక్కుల కోసం , సమస్యల పరిష్కారం కోసం అలుపెరగకుండా కృషి చేస్తానన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ తను అందరికీ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. పీఎఫ్ , ఈఎస్ఐ పని ప్రదేశాల్లో కార్మికులు రావలసిన మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తూనే ఉంటానని చెప్పారు. ఏ ఒక కార్మికునికి అన్యాయం జరిగిన తమ దృష్టికి తీసుకొస్తే... వెంటనే సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. కార్మికుల పరిరక్షణ ధ్యేయంగా గత 12 సంవత్సరాలుగా పనిచేస్తున్నట్లు చెప్పారు. కార్మికుల కుటుంబాల వెన్నంటే తము ఉంటామని స్పష్టం చేశారు. తన పుట్టినరోజు సందర్భంగా వివిధ ప్రాంతాలలోని అనాద , వృద్ధాశ్రమాలలో అన్నదానం , నిత్యావసర సరుకులు , పండ్లు పంపిణీ చేసిన నాయకులకు, కార్మికులకు నేతలకు , అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు..



## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కలిసిన 26+1 బీసి కులాల అసోసియేషన్ సభ్యులు

కుత్బుల్లాపూర్ జూన్ 25(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి తన నివాసం వద్ద ఈ రోజు 26o1 ఉపకులాల అసోసియేషన్ సభ్యులు కలిశారు.. తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం బీసి జాబితా నుండి తొలగించిన 26+1 ఉప కులాలను మళ్ళీ బీసి జాబితాలో చేర్చేందుకు ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి బీసీ జాబితాలో చేర్చేలా కృషి చెయ్యాలని ఆ ఉపకులాల అసోసియేషన్ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్ కోరడం జరిగింది. అనంతరం కొత్తగూడెం ఎమ్మెల్యే శ్రీ కూనమనేని సాంబశివరావు కూడ ఈ సమావేశంలో పాల్గొని గత బీఆర్ఎస్ పార్టీ చేసిన అన్యాయాన్ని కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కలిసి ఈ సమస్యలు పట్ల వివరిస్తాం అన్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 26o1 ఉప కులాలను బీసీ జాబితా నుండి తొలగించి తీవ్ర అన్యాయం చేసిందాన్నారు.. 2014 నుండి ఆ కులాల కుటుంబల విద్య, ఉపాధి, రాజకీయ రంగాలలో 11 సంవత్సరాలు కోల్పోయిన రిజర్వేషన్ బాధ్యత వహించాల్సింది ఎవరని ప్రశ్నించారు.. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పెట్టిన ప్రకారం,ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి మీకు ఇచ్చిన మాట నిలపెడుతారని.. ఈ సమస్య పట్ల ముఖ్యమంత్రి కలిసి మాట్లాడి న్యాయం జరుగేలా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.. అణగారిన వర్గాల ఆపద్బాంధవుడు, అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట కోసం బీసీ ప్రజల అభ్యున్నతి కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా కుల, జన గణన చేసిన మొట్టమొదటి నాయకుడు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఉపకుల అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి వేడుకల కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎల్లమ్మ బజార్ సాయి సేవాదళ్ భజన సభ్యులు

వరంగల్ ( వాయిస్ టుడే ) జూన్ 25 : జులై 10 తేదీ గురు పౌర్ణమి సందర్భంగా ఎల్లం బజార్ లోని సాయి సేవాదళ్ అలాగే సాయి మహిళా పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే గురు పౌర్ణమి వేడుకల కరపత్రాన్ని సాయి సేవాదళ్ భజన సంగం సభ్యులు బుధవారం నాడు ఆవిష్కరించారు. గురుపౌర్ణమి కార్యక్రమం గురించి సాయి సేవాదళ్ అధ్యక్షులు ఆరుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ జూలై 10 గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించబోతున్నట్టు తెలియచేసారు. అందులో భాగంగా ఇరువై నాలుగు గంటలు ఓమ్ సాయి శ్రీసాయి జయ సాయి అను అఖండ ఏక నామం మరియు అన్నదానం ఉదయం 5:00 గంటలకు కాగాడ హారతి, అభిషేకం, మధ్యాహ్నం12గంటలకు హారతి, అనంతరం సాయంత్రం వేల, సాయినాధునికి పురవిధుల మీదుగా పల్లకి ఉత్సవం నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వరంగల్ నగర ప్రజలు అందరు పాల్గొనవలసినదిగా కోరారు ఈ కార్యక్రమం లో ట్రస్ట్ సభ్యులు చిట్టిమల్ల విజయ్ కుమార్, రవీంద్ర చారి, వేముల శ్రీనివాస్, జగదీష్, కళ్యాణ్ ఆరుట్ల ప్రసూన, స్వరూప రాణి, వేముల కమల, చిన్నాల హారిక సుప్రజ, చందన, వెన్నల, పద్మావతి మొదలగు వారు పాల్గొన్నారు.

## మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో సాగుతూ బంజారా ఆణిముత్యం - నేనవత్ శ్రీహరి



హైదరాబాద్ లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్ లో గౌరవ మాజీ ఎమ్మెల్సీ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సభావాట్ రాములు నాయక్ గారు నిజామాబాద్ జిల్లాకు చెందిన గౌరవనీయులు శ్రీ నేనవత్ శ్రీహరి నాయక్ గారిని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. ఇట్టి నియామక పత్రాన్ని రాములు నాయక్ గారు నేటి రోజు న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ నందు శ్రీహరి నాయక్ గారికి ఇవ్వడం జరిగింది , స్నేహ శీలి కార్యదీక్ష పరులు మృదుస్వభావి అయినటువంటి బంజారా ముద్దుబిడ్డ శ్రీహరి నాయక్ గారు గతంలో బంజారా జాతిలో మొట్టమొదటి కౌన్సిలర్, నిజామాబాద్ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా, ఉమ్మడి జిల్లాలో ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా మరియు %ంఎ క్% అట్రాసిటీ మెంబర్గా, నూడ డైరెక్టర్ గా, బంజారా భవన్ నిర్మాణ సమితి చైర్మన్గా అంచలంచెలుగా ఎదుగుతూ జాతికి చేసిన కృషికి గాను నేటి రోజున వారికి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చోటు కల్పించడం జరిగింది. దీనికి గాను రాష్ట్ర అధ్యక్షులు గారికి శ్రీహరి నాయక్ గారు నిజామాబాద్ జిల్లా తరపున ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు రామవత్ మోహన్ నాయక్, ప్రధాన కార్యదర్శి పీర్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న కమిషనర్‌కు సన్మానం



తొర్రూరు, జూన్ 25 వాయిస్ టుడే: తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ కి శాంతి కుమార్ కు బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఆత్మీయ సత్కారం వీడ్కోలు పలికారు. బదిలీపై వెళ్తున్న కమిషనర్ ను ఏ ఈ రంజిత్. టౌన్ ప్లానింగ్ అధికారి. మేనేజర్. కట్ట స్వామి. వార్డ్ ఆఫీసర్లు ఆత్మీయంగా సన్మానించారు ఈ సందర్భంగా ఏ రంజిత్ మాట్లాడుతూ వచ్చిన అనతి కాలంలోనే తొర్రూరు పట్టణ అభివృద్ధికి ఎనలేని కృషి చేశాడని త్వరలో ప్రాంతా అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపి ప్రజల మన్ననలు పొందాడని కొనియాడారు అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి బదిలీలు సహజమని నాకు ఇప్పటివరకు సహకరించిన ఉద్యోగస్తులు అందరికీ నాయక ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. వచ్చే అధికారుల పట్ల కూడా ఇదేవిధంగా సహాయ సహకారాలు అందించి తొర్రూర్ మున్సిపాలిటీ అభివృద్ధిని ప్రగతి పదంలో నడిపించేలా క్రింది స్థాయి ఉద్యోగుల పాత్ర ఎంతో అవసరమని అన్నారు. నాకు సహకరించిన ప్రతి చిరుద్యోగికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. హెల్త్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న రాజు నేను ఒకేసారి బదిలీ కావడం లోటయినా కూడా వచ్చే ఉద్యోగులందరికీ ఇలానే సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ సమర?నం సానిటరీ ఇనస్పెక్టర్ దేవేందర్ వార్డ్ ఆఫీసర్లు ప్రభాకర్. కనకరాజు. కిరణ్. ప్రభాకర్. రాంబాయి. లావణ్య. ఉపేంద్ర. రేణుక. రాము.. మీనేశ్వర్. పవన్ కళ్యాణ్. రవీందర్. శ్రీకాంత్. ముస్తఫా. సోమయ్య. వెంకన్న. యాకయ్య. మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈత ఒక సాధన పాఠ్యంలో చేర్చాలి

కుత్బుల్లాపూర్, జూన్ 25(వాయిస్ టుడే )సామాజిక పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. జ్యోతిరావు పూలే భవన్లో విన్నపం ఈత ఒక సాధన పాఠ్యంలో చేర్చాలని ఈత సాధన తెలియక ప్రతి ఏటా ఉమ్మడి రాష్ట్రంలో 1000 నుంచి 1500 మంది విద్యార్థులు చనిపోతున్నారని ఈత పాఠ్యాంశంలో చేరుస్తూ ఈత వచ్చిన వారికి రెండు మార్కులు వచ్చే విధంగా ఇంట్లో ఉన్న ఇంకుడు గుంత ఉన్న రెండు మార్కులు వచ్చే విధంగా విద్యార్థులను ప్రోత్సహించాలని పొడుపు కథ రూపంలో 30 మంది జిల్లా కలెక్టర్కు గత ముఖ్యమంత్రులకు ఎమ్మెల్యేలకు ఎమ్మెల్సీలకు విజ్ఞప్తి ఇవ్వడం జరిగింది. అయినా ఇంతవరకు అధికారులు స్పందించకపోవడం చాలా బాధాకరం విద్యార్థులకు ఉపాధ్యాయుడు ఎలా చెప్పాలంటే ఈత వచ్చినవారు నోటితో నీళ్ళు చిమ్ముతాడు కాళ్లు చేతులు నీళ్లపై కొడతారు ఈదుకుంటూ పైకొస్తారని చెప్పాలి. ఈత రానివారు నీళ్లు తాగుతారు భయంతో చేతులు పైకి కాళ్లు కిందికి పెట్టి చనిపోతారు అని పిల్లలకు ఉపాధ్యాయుడు చెప్పాలి ఎవరైనా వెళ్లి లీలల్లో మునిగిపోతూ ఉంటే లాగడానికి ప్రయత్నం చేయడానికి ముఖ్యంగా అక్కడ గట్టు



పైనున్న వారు ఒక ధోతి గాని చున్ని గాని తాడు కానీ అందించే ప్రయత్నం లేదా జుట్టు పట్టి లాగాలి ఈ తరాని వారు దిగితే లాగడానికి ప్రయత్నం చేస్తే మిమ్మల్ని కూడా పట్టుకొని మునిగిపోయే ప్రమాదం ఉంటుందని విద్యార్థులను చెప్పాలి ఎవరైనా ఈత నేర్చుకోవాలంటే పెద్దలను తీసుకెళ్లి ఒక ట్యూబ్ గాని ఒక కర్ర గాని తాడు గాని కట్టుకొని నేర్చుకున్న తర్వాతనే నీటిలో దిగాలని పెద్దలు చెప్పాలి మరి ఉపాధ్యాయులు కూడా విద్యలో బోధించేటప్పుడు ఇతరనిదే నీటిలో దిగరాదని ప్రమాదమని ఈత వచ్చిన నీళ్లు స్పీడ్ గా ఉన్నప్పుడు ఈత కూడా పనిచేయదని చెప్పాలి అలా చెప్పకపోవడం వల్ల వేలాది మంది విద్యార్థులు నీటి దగ్గరికి వెళ్లి కప్పలు చాపలు ఈ దిగినట్లుగా ఇదు తమని దిగి చనిపోతున్నారు ఇట్టి విషయమై 20 సంవత్సరాల పోరాటం మొదలు ఇప్పటివరకు కూడా ఎన్నో వినతిపత్రలు ఇవ్వడం జరిగింది విద్యాశాఖ ఆదేశాలు ఇచ్చినట్లయితే ప్రతి విద్యార్థి కూడా తప్పనిసరిగా నేర్చుకుంటాడని ఓ అబ్బాయి ఇంటికి వెళ్ళిన తర్వాత తాత నువ్వు నాయనమ్మని ఈత నేర్పమని అడుగుతాడని సారు రెండు మార్కులు ఇస్తాడట నాకు ఈత నేర్పండి అని చెప్పడం వల్ల వారికి అజ్ఞానం వస్తుందని ఈ విషయమై 20 సంవత్సరాల పోరాటమని తప్పనిసరిగా ఈ విషయమై ఇరు రాష్ట్రాల విద్యాశాఖ మంత్రులు ,ముఖ్యమంత్రులు ,పాఠ్యాంశాలు చేర్చే విధంగా ఉత్తర్వులు ఇస్తారని ముకుళిత హస్తములతో కోరుచున్నాను ప్రజా భవనంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# మత్తు పదార్థాల నివారణే లక్ష్యం

## -జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ( వాయిస్ టుడే ) జూన్ 25 : మత్తు పదార్థాల నివారణే లక్ష్యంగా అధికారులు సమష్టిగా పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిసిపి అంకిత్ కుమార్ తో కలిసి జిల్లాస్థాయి నార్కోటిక్ సమన్వయ సమావేశం నిర్వహించి, మాదక ద్రవ్యాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ, నషా ముక్త్ భారత్ లో భాగంగా చేపడుతున్న చర్యలపై సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మత్తు పదార్థాలు వినియోగిస్తే వాటి వల్ల జీవితం ఏ విధంగా నాశనం అవుతుందనే వీడియోలను పాఠశాల, కళాశాల విద్యార్థులకు చూపించి అవగాహన కల్పించాలని, ఇంజనీరింగ్ మెడికల్ కళాశాలలో తప్పనిసరిగా తనిఖీ చేస్తూ ఉండాలని అధికారులను సూచించారు. వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా యువతలో చైతన్యం కల్పించాలని అన్నారు.

జిల్లాలోని రైల్వే ,బస్సు స్టాండ్స్ ప్రాంతాల్లో తరచూ పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని అన్నారు.

రోడ్డు ప్రమాదాలను నివారణపై కలెక్టర్ సత్య శారద సమీక్షిస్తూ, వేగ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనల అమలు, రహదారి భద్రత చర్యలు, డ్రైవర్లకు అవగాహన కల్పించడం, అత్యవసర వైద్య సదుపాయాల ఏర్పాటు వంటి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నగరంలో ప్రధాన రహదారులకు ఇరువైపులా ఫ్యూట్పాత్ లపై ఆక్రమణలను తొలగించాలని, పదునైన మలుపులో ప్రమాదాలు జరగకుండా హెచ్చరిక బోర్డులు, పోల్స్ ఏర్పాటు చేయాలని, భద్రకాళి జంక్షన్ నుండి ప్రధాన రహాదారి నుండి వరంగల్ చౌరస్తా జంక్షన్ వరకు రోడ్డు విస్తరణ జరిగిందని, విద్యుత్ స్తంభాలు వెంటనే మార్చాలని జిడబ్ల్యూ ఎంసీ, ఎన్ పిడిసిల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే గుర్తించిన 33

ప్రాంతాల (బ్లాక్ స్పాట్లు) సరిచేయడానికి మరమ్మతు పనులు చేపట్టాలని ఆర్ అండ్ బి ఈఈను ఆదేశించారు.

రోడ్డు ప్రమాదాలను నివారించడానికి అధునాతన సాంకేతికతను ఉపయోగించాలని సూచించారు. వాహనాలకు, రహదారులకు క్రమం తప్పకుండా భద్రతా తనిఖీలు నిర్వహించాలని తెలిపారు.

ప్రమాదాల నివారణకు రోడ్ల పైన చిన్న చిన్న గుంతలను పూడ్చి , హెచ్చరిక బోర్డ్స్ ఏర్పాటు చేయాలని , హైవేలలో స్పీడ్ కంట్రోల్ సీసీ కెమరాలను ఏర్పాటు చేయాలని, హైవేలలో రోడ్లకు ఇరువైపుల బ్లాక్ స్పాట్స్ ప్రదేశాలను గుర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదాల్లో జిల్లాలో మరణించిన 24 మంది కుటుంబాలకు భీమా అందేలా వేగవంతంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. డీసీపీ ఈస్ట్ జోన్ అధికారి అంకిత్ కుమార్ మాట్లాడుతూ పోలీసు శాఖ ఆధ్వర్యంలో అనునిత్యం మత్తు పదార్థాలు రవాణాపై పెట్రోలింగ్ చేయాలని అన్నారు. ఈ సందర్భంగా నషా ముక్త్ భారత్ లో భాగంగా మాదకద్రవ్యాల నివారణకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన పోస్టర్లు,కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి ట్రాఫిక్ ప్రభాకర్, జెడ్పి సీఈఓ రామి రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, డీఈఓ జ్ఞానేశ్వర్, జిడబ్ల్యూ ఓ రాజమణి, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, డిఆర్డీఓ కౌసల్యాదేవి, ఆర్డిఓ లు సత్యపాల్ రెడ్డి,ఉమారాణి, ఏసీపీ లు సంబంధిత శాఖల అధికారులు, ఇన్సూరెన్స్ కంపని ప్రతినిధులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సమస్యలు సానుకూలంగా పరిష్కరించండి..

**- చిన్న పత్రికల సమస్యలు తక్షణం పరిష్కరించండి**

**- కమీషనర్ ప్రియాంక(ఐ & పి ఆర్ ) కు టిఎస్ జెయు వినతి**

హైదరాబాద్ ( వాయిస్ టుడే ) జూన్ 25 : జర్నలిస్టులపై దాడుల నివారణ కోసం జర్నలిస్టుల దాడుల నివారణ కమిటీలను ఏర్పాటు చేయాలని కొరుతూ తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్ డిపార్ట్ మెంట్ (ఐ అండ్ పిఆర్) కమీషనర్ ప్రియాంకను కలసి వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) రాష్ట్ర అధ్యక్షులు నారగౌని పురుషోత్తం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా ఎన్ యుజె(ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, రాష్ట్ర కోశాధికారి పాపని నాగరాజు, రాష్ట్ర నాయకులు ముత్యం ముఖేష్ గౌడ్, అశోక్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించే విషయంలో ప్రభుత్వమే స్వయంగా జర్నలిస్టుల నుంచి దరఖాస్తులు స్వీకరించి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. అనేక సంవత్సరాలుగా చిన్న పత్రికలో ఎంప్యానల్ మెంట్ జరగకపోవడం వల్ల చిన్న పత్రికల యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే చిన్న పత్రికలను ఎంప్యానల్ మెంట్ చేయాలని, అదేవిధంగా ఏబిసిడి వర్గీకరణను తొలగించాలని వారు కోరారు. చిన్న పత్రికలతో పాటు మీడియాకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని వారు కోరారు.



## ప్రపంచ గతిని మార్చేది ఉపాధ్యాయులే తాసిల్దార్ నారాయణరెడ్డి

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూన్ 25: ప్రపంచ గతిని మార్చేసి తరగతి గదిలో ఉపాధ్యాయుని దే అని తాసిల్దార్ నారాయణ రెడ్డి అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని భవిష్యత్తు జీవితం ఉజ్వలం గా తీర్చి దిద్దుకోవాలని ఉద్బోధించారు. తదుపరి చంద్ర ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో గత విద్యా సంవత్సరంలో 10వ తరగతి 100% సాధించిన మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రఘునాథ్ ను ఉపాధ్యాయులను విద్యార్థులను మెమెంటో, మోడల్స్ తో సత్కరించారు.చంద్ర ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ సి. రామ రాజు జనవిజ్ఞానవేదిక జిల్లా అధ్యక్షులు సిలువెరి సంపత్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.౦

## పదవ తరగతిలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు సన్మానం

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూన్ 25: బోయినపల్లి మండలం స్తంభంపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫలితాలలో ప్రతిభ కనబరిచిన బొంగాని సాత్విక ముత్యాల మధుమిత లను చంద్ర ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో సన్మానించారు. వీరితో పాటు ప్రధానోపాధ్యాయులు నరత్వం రెడ్డి ఉపాధ్యాయులను సన్మానించారు ఈ కార్యక్రమంలో రామరాజు ,వారి సతీమణి లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలను నాటారు.



## స్వాదార్ హెూమ్, శిశు గృహ మరియు బాల సాధన్‌ను సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి



కరీంనగర్, జూన్ 25(వాయిస్ టుడే): జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కే వెంకటేష్ పట్టణంలోని స్వాదార్ హెూమ్ ను సందర్శించారు, స్వాధార్ హెూమ్ లో ఉన్న వారితో ముచ్చటించారు విద్యార్థి దశలో చెడు అలవాట్లకు లోను కాకుండా ఉండాలని గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలు అలవాటు పడి బంగారు భవిష్యత్తు ను పాడు చేసుకోవద్దని, చదువుకునే వయసులో ఆకర్షణకు లోనై చదువును పాడు చేసుకోవద్దని, కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు,స్వాధార్ హెూం తో పాటు పట్టణంలోని శిశు గృహ మరియు బాల సదన్ ను సందర్శించారు.ఆహార పదార్థాలను నిలువచేసే గదులను తనిఖీ చేశారు. ఆహార పదార్థాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు, ఎలాంటి న్యాయపరమైన లేదా న్యాయ సేవ అవసరమైన సంప్రదించవలసిందిగా నిర్వాహకులను ఆదేశించారు, ఈ సందర్భంగా స్వాధార్ హెూమ్ లో పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్ మరియు స్వాధార్ హెూం, బాలసదన్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక తరలింపు ప్రక్రియను పరిశీలించిన వేములవాడ రూరల్ సీఐ

**నిర్దేశిత సమయంలో నే ఇసుకను తరలించాలి**

**అక్రమ ఇసుక రవాణాను ఉపేక్షించేది లేదు సీఐ శ్రీనివాస్**

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూన్ 25 : నిర్దేశిత సమయంలోనే ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను తరలించాలని వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. గత కొద్ది రోజులుగా మానువాడ మానేరు నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని ఫిర్యాదులు రాగా బుధవారం వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ బోయినపల్లి ఎస్సై రాజకుమార్, పోబేషనరీ ఎస్సై అనిల్ తో కలిసి మానేరు అది నీ పరిశీలించి, అక్కడ ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎమ్మార్వో జారీ చేసిన వే బిల్లులను మరియు ఇసుక తరలింపు ప్రక్రియను పరిశీలించారు.అక్కడ ఉన్న ఇసుక యజమానులతో సీఐ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక తరలింపు అనేది రెవిన్యూ అధికారులు అనుమతించిన నిర్దేశిత సమయంలోనే చేపట్టాలని, అట్టి సమయం ముందు కానీ తర్వాత కానీ ఏ ఒక్క ట్రాక్టర్ కూడా మానేరులోకి ఇసుక గురించి వెళ్ళినట్లయితే, ట్రాక్టర్లను సీజ్ చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందని యజమానులను హెచ్చరించారు. అలాగే వే బిల్లులను అందులో ఉన్న టైమింగ్స్ ని పరిశీలించారు.ట్రాక్టర్ల యొక్క వే బిల్స్ ని అకస్మికంగా తనిఖీ చేసి ఏదైనా అవకతవకలు ఉన్నట్లయితే అట్టి ట్రాక్టర్ సీజ్ చేసి డ్రైవర్ మరియు ఓనర్లపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అక్రమ ఇసుక రవాణా ని ఎట్టి పరిస్థితుల్లోనే ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా సిఐ తెలిపారు.

## కార్పొరేట్ స్థాయి వైద్యసేవలు సద్వినియోగం చేసుకోవాలి



తొర్రూరు, జూన్ 25 వాయిస్ టుడే : తొర్రూరు వంటి ప్రాంతాలలో అందుబాటులో ఉన్న కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు,కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి కోరారు. తొర్రూరు పట్టణ కేంద్రంలోని నూతనంగా ఏర్పాటు చేసిన న్యూ లైఫ్ లైన్ క్రిటికల్ కేర్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను బుధవారం డిఎంహెచ్ఓ భూక్య రవి రాథోడ్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ తొర్రూరు డివిజన్ కేంద్రంలో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, డివిజన్ చుట్టూ పరిసరాల ప్రాంత ప్రజలు సుధీర ప్రాంతాలకు వెళ్లకుండా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని షుగర్, బిపి, ఛాతి, గుండె నొప్పి, కామెర్లు, లివర్ సమస్యలు, టైఫాడ్, మలేరియా,పేలేరియా,విష జ్వరము,పిడ్స్, పక్షవాతం, తలనొప్పి, మెడ,నడుమ నొప్పి, నరాల వ్యాధులు,దగ్గు,దమ్ము, ఆయాసం, ఎలర్జీ, కీళ్ల, మోకాళ్ళ తదితర వ్యాధులకు సేవలు ప్రారంభించడం అభినందనీయమన్నారు.వైద్య సేవలు పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని హాస్పిటల్ నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ గుగులోత్ సురేష్ నాయక్,డాక్టర్ రాజేందర్ రెడ్డి,డాక్టర్ యాదగిరి రెడ్డి,డాక్టర్ కిరణ్ కుమార్,డాక్టర్ రాం నర్సయ్య,డాక్టర్ స్వరూప్ కుమార్, డాక్టర్ రాజు,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,పెదగాని సోమయ్య,చాపల బాపురెడ్డి, పింగిలి ఉష,చెవిటి సధాకర్,పేరటి యాకూబ్ రెడ్డి,మంగళపల్లి రామచంద్రయ్య,జీనుగా సురేందర్, వై. శ్రీనివాస్,దీకొండ మధు,వెలుగు మహేశ్వరి,బాలకృష్ణ,బాణోత్ వీరన్న నాయక్,బుజ్జి కిషన్ నాయక్, రాజేష్ యాదవ్, అభిరాం నాయక్,మహేష్ యాదవ్ పాల్గొన్నారు.



## పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

తొర్రూరు, జూన్ 25 వాయిస్ టుడే : ప్రత్యేక టూర్ ప్యాకేజీ పోస్టర్లను మహబూబాబాద్ జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రామ్నాథ్ కేకన్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఏర్పాటుచేసిన ప్రత్యేక టూర్ ప్యాకేజీని తొర్రూరు పట్టణం నందు డిపో మేనేజర్ గారి సమక్షంలో ప్రత్యేక టూర్ ప్యాకేజీ పోస్టర్లను ఎస్పీ గారు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.దీనిలో భాగంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజలు ఈ ప్రత్యేక టూర్ ప్యాకేజీని అందరూ వినియోగించుకొని క్షేమంగా వెళ్లి లాభంగా రావాలని కోరడం జరిగింది. తొర్రూరు డిపో మేనేజర్ పద్మావతి గారు మాట్లాడుతూ టూర్ ప్యాకేజీ తోరూర్ డిపో నుంచి మేము బస్సులను నడపడం జరుగుతుంది.27వ తారీఖు నాడు సూపర్ లగ్జరీ బస్సు తోరూర్ నుంచి ఏడు గంటలకు బయలుదేరి శ్రీశైలం వెళ్లి మల్లికార్జున స్వామి టెంపుల్ ని దర్శించుకున్న తర్వాత, 28వ తారీకు నాగార్జునసాగర్ కు వచ్చేసి అక్కడ డ్యామ్ సందర్శించుకొని తిరిగి తొర్రూర్ కి 9 గంటల ప్రాంతంలో రావడం జరుగుతుంది. ఇట్టి ప్రయాణానికి పెద్దలకి 1500/- రూపాయలు చిన్న పిల్లలకి 800/- వందల రూపాయలు అప్ అండ్ డౌన్ చార్జి ఉంటుంది.కావున మేము ప్రారంభించిన ఈ టూర్ ప్యాకేజీని ప్రజలందరూ వినియోగించుకొని తోరూర్ డిపో అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరుకుంటూ, అదేవిధంగా ప్రయాణికులు కోరుకున్న చోటికి విహారయాత్రలకు కూడా మేము బస్సులు నడపదల్చాము వెళ్లదలచినవారు డిపో కి ఇన్ఫర్మేషన్ ఇచ్చినచో మేము బస్సులను సమకూర్చడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమంలో తొర్రూరు డివిజన్ డీఎస్పీ రఘునాథ్ బాబు గారు, సిఐ గారు,ఎస్ఐ గారు, తొర్రూర్ డిపో SUPDT(T) రజిత గారు, డిపో అధికారులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.



## పేద కుటుంభానికి దాతల ఆర్ధిక సహాయం

తొర్రూర్ వాయిస్ టూడే జూన్ 25: తొర్రూర్ మండలం లోని అమ్మాపురము గ్రామము లో నిరుపేద కుటుంబానికి చెందిన మాచర్ల కిరణ్ కుమార్ గౌడ్ ప్యాసింజర్ ఆటో నడుపుతూ కుటుంబాన్ని,పోషిస్తున్నాడు.ఆకస్మాత్ గా గత కొద్ద రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ బారిన పడి ప్రాణాల తో కొట్టుమిట్టాడుతున్నాడు.ఇతని కి భార్య,ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారు.వారి కుటుంబ ధీన స్థితి ని చూసి చలించిన దాత లు ముందు కొచ్చారు.దాత లు అందించిన రూ.45,000 ఆర్థిక సహాయాన్ని బుధవారం దాత ల సమక్షం లో బాధిత కుటుంబానికి అంద జేశారు.ఈ సందర్భం గా దాత లు మాట్లాడుతూ.,ఆటో నడుపుతూ వచ్చే సంపాదన తో కుటుంబాన్ని పోషిస్తున్న తరుణం లో ఆకస్మాత్ గా బ్రెయిన్ స్ట్రోక్ రావడం తో కుటుంబం దయ నీయ స్థితి లో ఉందన్నారు.ఈ కుటుంబానికి ఎల్లవేళ లా అండ గా ఉంటామని భరోసా నిచ్చారు.ఇంక ఎవ్వరైనా దాత లు ఉంటే స్పందించి ఈ నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత నివ్వాలని కోరారు.ఈ కార్యక్రమం లో దాత లు మాజీ ఎంపిటిసి-2 ముద్దం విక్రమ్ రెడ్డి,గట్టు నవీన్ కుమార్,బొమ్మెర రాజేష్ గౌడ్, మార్క శ్రీనివాస్ గౌడ్,మార్క ప్రకాష్ గౌడ్,మహంకాళి రమేష్,చీకటి సురేష్ గౌడ్,మేర్గు ఉపేందర్ గౌడ్,గట్టు రాంబాబుగౌడ్,మార్క మురళీగౌడ్,తదితరులు,పాల్గొన్నారు.౦

## ఎమర్జెన్సీలో సాగర్ జి జైలు జీవితం గడిపిన సోమయ్యకు పరామర్శ...

ఎమర్జెన్సీ లో సాగర్ జీ పాటు జైలు కు వెళ్లిన సోమయ్యని మెహెర్ నగర్‌లోని తన నివాసగృహంలో సిహెచ్ విద్యాసాగర్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా సాగర్ జి రాసిన “ఉనికి” అనే పుస్తకాన్ని బహుకరించారు.






## సి ఇ ఐ ఆర్ పోర్టల్ ను ప్రజలు వినియోగించుకోవాలి - పట్టణ సి ఐ రామకృష్ణ

జమ్మికుంట జూన్ 25 (వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణం లో పలు ప్రాంతాల్లో తమ మొబైల్ ఫోన్ లు పోగొట్టుకున్న వారికి టౌన్ ఇన్స్పెక్టర్ ఎస్ రామకృష్ణ ఐ ఎం ఈ నంబర్ ల ద్వారా ట్రాక్ చేసి పట్టుకుని తిరిగి వారికి అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకుల సదానందం తండ్రి రామయ్య అను అతడు జమ్మికుంటలో పోగొట్టుకున్న తన వన్ ప్లస్ మొబైల్ మరియు కోడిపాక సురేష్ తండ్రి రమేష్ అను అతడు నాగం పేటలో తన రెడ్మీ 9 ప్రో మొబైల్స్ ను పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ నీ సంప్రదించగా వారి యొక్క ఫోన్లను ఐ ఎం ఈ నంబర్ ద్వారా సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా వారి యొక్క మొబైల్ ని పట్టుకొని బాధితులకి అందించడం జరిగింది కావున ఎవరైనా తన మొబైల్ ఫోన్స్ ని పోగొట్టుకున్నప్పుడు వెంటనే పోర్టల్ లో అప్లోడ్ చేపించుకోవాలని జమ్మికుంట టౌన్ ఇన్స్పెక్టర్ ఎస్ రామకృష్ణ సూచించారు.



## జిల్లా స్థాయిలో పూర్తయిన స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలు

**రాష్ట్ర స్థాయిలో జూలై1నుండి 5వరకు ఎంపిక**

**జిల్లా క్రీడల అధికారి శ్రీనివాస్**

జమ్మికుంట జూన్ 25 (వాయిస్ టుడే): తెలంగాణలోని స్పోర్ట్స్ పాఠశాలలో 4వ తరగతిలో ప్రవేశం కోసం బుధవారం విద్యార్థులకు ఎంపిక పోటీలు నిర్వహించామని జిల్లా క్రీడల అధికారి శ్రీనివాస్ తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో వివిధ క్రీడా పోటీలు నిర్వహించమని తెలిపారు. . జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో జూలై 1 నుంచి 5 వరకు ఎంపిక పోటీలు ఉంటాయన్నారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన విద్యార్థులకు 60 మంది బాలికలకు 60 మంది బాలురులకు అడ్మిషన్లు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు రమేష్,శంకరయ్య, నర్సయ్య,బన్సీలాల్, రమ, శ్రీనివాస్, కృష్ణ,దాతత్రి, శ్రీనివాస్,లక్ష్మణ్,సమ్మయ్య, ప్రతిమా, సత్యనారాయణ, శ్రీలత, శ్రీనివాస్ లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారములు

ఇల్లందకుంట జూన్ 25 (వాయిస్ టుడే): బుధవారం రోజున హుజరాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు గత విద్యా సంవత్సరము 2024- 25 లో ఇల్లందకుంట మండలంలోని ప్రభుత్వ సెక్టార్లలో పదవ తరగతి పరీక్షలో మంచి మార్పులు సాధించిన మొదటి పదిమంది విద్యార్థులకు ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ మెమొంటోలు మరియు శంకర్ నారాయణ డిక్షనరీలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయప్రకాశ్ చేతుల మీదుగా అందజేశారు. మొదటి పదిమంది విజేతలు ఓ గణేష్ ఇల్లందకుంట, నవ్య శ్రీ సిరిసేడు, సంజన శ్రీ కేజీబీవీ,పద్మ కేజీబీవీ,యు శ్రీ చైతన్య కేజీబీవీ,కే రామ్ చరణ్ మోడల్ స్కూల్ టేకుర్తి,సాత్విక్ బూజునూర్, నక్షత్ర టేకుర్తి, శివకృష్ణ ఇల్లందకుంట లు బహుమతులు పొందారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అమూల్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిహెచ్ వేణు, తిరుపతి రెడ్డి, మల్లయ్య, రమేష్ ,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## మంత్రిని కలిసిన ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం హైదరాబాదులోని సచివాలయంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిశారు. ఈ సందర్భంగా మండలానికి కొత్త రోడ్లు మంజూరు చేయాలని గతంలో వేసిన రోడ్లకు మరమ్మత్తులు చేయించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రిని కలిసిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి, తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ పడిగల రవీందర్, ఉన్నారు.

# ప్రజాస్వామ్యానికి సంకెళ్లు వేసి, చీకటి అధ్యాయానికి తెరలేపిన రోజు 1975 జూన్ 25

**అధికారం నిలుపుకునేందుకు దేశంలో ఎమర్జెన్సీ విధించిన ఇందిరాగాంధీ**

**చీకటి నిర్ణయం 21 నెలల పాటు దేశ ప్రజల పాలిట శాపమైంది.**

**ఎమర్జెన్సీ.. రాజ్యాంగ హత్య దినంకు 50 ఏళ్లు.**

**370 ఆర్టికల్ రద్దవుతుందని కళలో కూడా ఎవరు ఊహించలేదు**

**నేటి కరీంనగర్ జిల్లా ఒకప్పటి ఎలగందుల జిల్లా**

**ఇకపై ఏదైనా ఉద్యమం తలపెట్టిన ముందుండి నడిపిస్తా.**

**సదస్సులో మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావు**



కరీంనగర్, జూన్ 25(వాయిస్ టుడే): స్వతంత్ర భారతదేశ చరిత్రలో దేశం ఎప్పుడు మరిచిపోలేని రోజు, ప్రజాస్వామ్యానికి సంకెళ్లు వేసి చీకటి అధ్యాయానికి తెరలేపిన రోజు 1975 జూన్ 25 అని, అధికారాన్ని కాపాడుకునేందుకు నాటి ప్రధాని ఇందిరాగాంధీ జూన్ 25 న ఎమర్జెన్సీ విధించిందని ,ఆమె తీసుకున్న చీకటి నిర్ణయం ఏకంగా 21 నెలలపాటు దేశ ప్రజలకు శాపమైందని మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావు అన్నారు. కరీంనగర్ జిల్లా బిజెపి శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అధ్యక్షతన కరీంనగర్లోని స్థానిక ఈ ఎన్ గార్డెన్స్ లో ఎమర్జెన్సీ వ్యతిరేక దినం సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఎమర్జెన్సీ అంటే ఇరవై ఒక్క నెలల నిర్బంధం మాత్రమే కాదు, నిర్బంధపు పిడికిలిలో కొన్ని తరాలవరకూ వినిపించే మనోరోదన ఉందని తెలిపారు. ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ చేదు జ్ఞాపకాలు, వెంటాడే పీడ కలలను గుర్తు చేసుకోవాల్సిన సమయమి దన్నారు. ఇందిరా గాంధీకి పోటీగా నిలబడి ఓడిపోయిన ప్రతిపక్ష అభ్యర్థి రాజ్ నారాయన్ 1975 లో అలహాబాద్ కోర్టులో కేసు దాఖలు చేశారని తెలిపారు. ఈ కేసు విషయంలో భారత ప్రధాని ఇందిరాగాంధీ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడినందుకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జగన్మోహన్ లాల్ సిన్హా ఆమెను పదవి నుంచి దిగిపోవాలని ఆదేశించి,ఎన్నికల్లో పాల్గొనకుండా ఆరేళ్లపాటు నిషేధం విధించారని,ఆ తీర్పును జీర్ణించుకోలేకనే ఇందిరాగాంధీ దేశంలో అత్యవసర పరిస్థితి , ఎమర్జెన్సీ విధించిందని తెలిపారు. ఎమర్జెన్సీ కారణంగా వాక్ స్వాతంత్రం తో పాటు ప్రజల రాజ్యాంగపరమైన హక్కులన్నీ రద్దయ్యాయని పేర్కొన్నారు. మీడియాపై కనివిని ఎరగని రీతిలో పూర్తిస్థాయి ఆంక్షలు కొనసాగాయని తెలిపారు. అనుమానం వస్తే చాలు ఎంతటి వారైనా ముందస్తు నిర్బంధంలోకి తీసుకోవడం పరిపాటిగా మారిందని, విపక్ష నేతలు అందరిని జైలు పాలు చేశారని వివరించారు. ప్రధానంగా ఎమర్జెన్సీ కాలంలో మీడియాపై ఇందిరా సర్కారు,ఆమె తనయుడు సంజయ్ గాంధీ ఉక్కు పాదం మోపారని, అందుకోసం ప్రివెన్షన్ ఆఫ్ పబ్లికేషన్ ఆఫ్ అబ్జక్షనబుల్ మేటర్ పేరుతో చట్టమే తెచ్చారన్నారు. డిఫెన్స్ ఆఫ్ ఇండియా రూల్స్, మెయింటెనెన్స్ ఆఫ్ ఇంటర్నల్ సెక్యూరిటీ యాక్ట్ (మీసా) వంటి చట్టాలతో ఎవరినైనా,ఎంతటి వారైనా కటకటాల్లోకి నెట్టారన్నారు. న్యాయ వ్యవస్థ హక్కులకు కూడా కోతపడిందని,విపక్ష నేతలను అరెస్టు చేయాలంటూ జారీ చేసే కార్య నిర్వాహక ఉత్తర్వులను న్యాయస్థానాలు సమీక్షించకుండా వాటి అధికారాలకు కత్తెర వేసి దుర్మార్గంగా వ్యవహరించారని పేర్కొన్నారు. జనాభా పెరుగుదల అడ్డుకట్ట వేసేందుకు దేశవ్యాప్తంగా లక్షలాదిమందికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించారని తెలిపారు. అత్యాచారాలకి ఎమర్జెన్సీ కేరాఫ్ అయిందంటే అతిశయోక్తి కాదని, అత్యవసర పరిస్థితి అంటే అక్షరాలా పోలీసు రాజ్యమేన్నారు. 50 ఏళ్ల కిందట దేశంలో రాజ్యాంగ హత్య జరిగిందని,ఎమర్జెన్సీ కాలం నాటి అరాచకాలు జాబితా చిన్నదేమీ కాదని ఆయన ఈ సందర్భంగా అన్నారు. రాజ్యాంగాన్ని ఇందిరా కాంగ్రెస్ స్వార్థం కోసం వాడుకుందని , రాజ్యాంగంలో సవరణలు తీసుకువచ్చారని,లేని సెక్యులరిజంను రాజ్యాంగంలో కి చొప్పి0చారన్నారు. రాజ్యాంగాన్ని సదుద్దేశంతో వినియోగించినప్పుడే దేశానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. దేశంలో 370 ఆర్టికల్ రద్దవుతుందని ఎవరు కూడా కలలో కూడా ఉంచలేదని తెలిపారు. అలాంటిది మోడీ ప్రభుత్వం చేసిందని, ఇది గొప్ప విషయం అన్నారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, దేశానికి అవసరమైన ఎన్నో ముఖ్యమైన అంశాలు కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవం అధికారికంగా జరగాలన్నారు. నేటి కరీంనగర్ జిల్లా ఒకప్పటి ఎలగందుల జిల్లా పేరుపై ఉండేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇకపై ఏ ఉద్యమాన్ని చేపట్టిన తనకు బాధ్యతనిస్తే ముందుండి నడిపిస్తానని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు భాస సత్యనారాయణ రావు, మాజీ మేయర్ సునీల్ రావు తదితరులు ఎమర్జెన్సీ వ్యతిరేక దినం గురించి ఈ సందర్భంగా మాట్లాడారు. సదస్సు అనంతరం ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా పోరాటం చేసి, జైలులో గడిపిన కరీంనగర్ ప్రముఖులను సన్మానించారు. ఈ సదస్సులోబిజెపి జిల్లా అధ్యక్షుడు గంగా డి కృష్ణారెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కొప్పు భాష, కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావు, డి శంకర్, మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణ బిజెపి సీనియర్ నాయకుడు కన్నెబోయిన ఓదెలు, డిప్యూటీ మేయర్ గుగ్గిల రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్ పల్లి ప్రవీణ్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకట్ రెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, ప్రోగ్రాం కోఆర్డినేటర్లు గుర్రాల వెంకట్ రెడ్డి ఎర్రబెల్లి సంపత్ రావు, దుర్శేటి సంపత్, గుజ్జ శ్రీనివాస్ రావు, దూలం కళ్యాణ్ పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్, కారు ఢీ.. - తృటిలో తప్పిన ప్రాణాపాయం

**ఇసుక సరఫరాలో అత్యుత్సాహం చూపిస్తున్న ట్రాక్టర్ల ఓనర్లు.**

**నిబంధనలు గాలికి వదిలేసి ప్రాణాలతో చెలగాటం.**

**మైనర్లతో డ్రైవింగ్, పోలీసులు**

**కఠిన చర్యలు తీసుకోవాలంటున్న మండల ప్రజలు.**

చిగురుమామిడి (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ మోయతుమ్మెద వాగు నుండి వివిధ గ్రామాలకు తరలిస్తున్న ఇసుక అక్రమమా, సక్రమమా తెలియక మండల ప్రజలు రోడ్డు ఎక్కాలంటే భయాందోళనకు గురవుతున్నారు. అనుభవం లేని డ్రైవర్లు, లైసెన్స్ లేకుండా, చట్టాన్ని అతిక్రమిస్తూ నిబంధనలను తుంగలో తొక్కుతూ మితిమీరిన వేగం ప్రజలకు ప్రాణసంకటంగా మారుతుంది. వేగంగా దూసుకొస్తున్న వాహనాలతో ఎప్పుడు ఏం జరుగుతుందో..? అన్న అభద్రతాభావంతో రోడ్డు ఎక్కాలంటే ప్రజలు, ప్రయాణికులు బిక్కుబిక్కుమంటున్నారు. ఓ పక్క గ్రానైట్ లారీలు, మరో పక్క టిప్పర్లు, అతివేగంతో దూసుకొస్తున్న ఇసుక ట్రాక్టర్లతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వెళ్తున్నారు.

ఈ నేపథ్యంలో బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం ఎక్స్ రోడ్ వద్ద అతివేగంతో వస్తున్న ఇసుక ట్రాక్టర్ కరీంనగర్ నుండి కోహెడ వెళ్తున్న కారు రెండు అతివేగంతో ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో రెండు వాహనాలు డ్యామేజ్ కాగా, అందులో ప్రయాణిస్తున్న వారికి త్రుటిలో ప్రమాదం తప్పడంతో అటు పోలీసులు, ఇటు ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. గతంలోనూ వాహనాలు బోల్తా పడిన సంఘటనలతోపాటు ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఇందిరమ్మ ఇళ్లకు వందలాది ట్రాక్టర్లు ఇసుక రవాణా చేస్తుండడంతో ఏ వాహనం ఎటు వెళ్తుందో తెలియక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇసుక వాహనదారులు చెవిలో ఇయర్ ఫోన్స్, బ్లూటూత్ పెట్టుకుని మరీ డ్రైవింగ్ చేస్తుండడంతో వెనకాల వచ్చే వాహనాలను పసిగట్టలేకపోతున్నారు. పోలీసులు రెవెన్యూ అధికారులు ఇప్పటికైనా ట్రాక్టర్ యజమాన్యాలకు డ్రైవర్లకు అవగాహన కల్పించి ఎలాంటి ప్రమాదాలు జరగక ముందే అన్ని చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.



## యువత చెడ్డ వ్యసనాలకు దూరంగా ఉండాలి

**ఇల్లంతకుంట ఎస్ ఐ సిరిసిల్ల అశోక్**

**మత్తు పదార్థాల నిషేధం పై కేరళ మోడల్ స్కూల్ లో అవగాహన సదస్సు**

ఇల్లంతకుంట, యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఇల్లంతకుంట యస్ ఐ సిరిసిల్ల అశోక్ అన్నారు. మత్తు పదార్థాల నిర్మూలన వారోత్సవాల్లో భాగంగా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని కేరళ మోడల్ హై స్కూల్ లోని విద్యార్థులకు ఎస్సై అశోక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు వ్యసనం కావద్దన్నారు. డ్రగ్స్ అలవాటు అయి తమ ఉజ్వలా భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సూచించారు. విద్యార్థు లను చైతన్యవంతుల్ని చేసేందుకు అవగాహన కార్యక్రమాలతో పాటు వ్యాస రచన, మత్తు పదార్థాల నిర్మూలన పై చిత్రాలేఖనం పోటీలు నిర్వహించారు. అనంతరం యాంటీ డ్రగ్స్ పోస్టర్లను పోలీస్ అధికారులు, బోధన సిబ్బంది, విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు. మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్దాలను ప్రజలకు విద్యార్థులే ముందుండి చైతన్యపర్చాలన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. అలాగే మత్తు పదార్థాలు, డ్రగ్స్, గంజాయిపై పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ కుమార్, బోధన సిబ్బంది బాలకృష్ణ, నరేష్ రెడ్డి, మహేందర్, బీజూ, ఘని, ఎబిన్ లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజన్న కోడెల దాణ కోసం పచ్చిగడ్డి సాగు చేయాలి: కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**మూడు గ్రామాల్లోని 82 ఎకరాల ప్రభుత్వ భూముల్లో పెంచాలని ఆదేశం**

**గోశాలలో నియమించిన సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలి**

**తిప్పాపూర్ గోశాల ఆకస్మిక తనిఖీ**



వాయిస్ టుడే రాజన్న సిరిసిల్ల జిల్లా/వేములవాడ: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన గోశాలలోని కోడెల దాణ కోసం పచ్చి గడ్డిని సాగు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ గోశాలను కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా గోశాల ఆవరణ, కోడెలు, గడ్డిని పరిశీలించారు అనంతరం కలెక్టర్ మాట్లాడారు. గోశాల ఆవరణలో మట్టిని చదును చేయించాలని, నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కోడలకు నిత్యం పచ్చిగడ్డి అందించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వేములవాడ పరిధిలోని హనుమక్కపల్లిలో 22 ఎకరాలు, మర్రిపల్లిలో 40 ఎకరాలు, మూఢపల్లిలోని 20 ఎకరాలు మొత్తం 82 ఎకరాల ప్రభుత్వ భూముల్లో పచ్చి గడ్డి పెంపకానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డిని ఆదేశించారు. అలాగే గోశాలలో పనిచేసేందుకు ఇటీవల నియమించిన సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలని, వారికి డ్రెస్ కోడ్ ,ఐడి కార్డ్ అందించాలని సూచించారు, సిబ్బంది నిర్వర్తించాల్సిన విధులపై శిక్షణ అందజేయాలని, అలాగే సైలేజ్ బేరింగ్ మిషన్ కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రాజన్న ఆలయ ఇన్చార్జి ఈవో రాధాభాయ్, పశుసంవర్ధక అధికారి రవీందర్ రెడ్డి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పేరుతో మాయ చేస్తున్న ఇసుక మాఫియా

## పేరు ఇందిరమ్మది ఇసుక పోసేది మాత్రం బహుళ అంతస్థుల భవనాల ముందు

## రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం ప్రభుత్వ ఖజానాకు గండి



వాయిస్ టుడే ప్రతినిధి జూన్ 25 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో రోజురోజుకు ఇసుక మాఫియా ఆగడాలు పెరిగిపోతున్నాయి ఇందిరమ్మ ఇండ్ల పేరుతో పేద ప్రజలను అధికారులను తప్పుదోవ పట్టిస్తున్న ఇసుక మాఫియా పై చర్యలు ఏవి? దాదాపు పట్టణంలోని ప్రతిరోజు హైవేపై పది నుంచి పదిహేను ట్రాక్టర్లు నార్లాపూర్ రామంచ పందిలా వాగు చిగురుమామిడి తదితర వాగుల నుండి ఇసుకను తీసుకువచ్చి పేరుకు ఇందిరమ్మ టోకెన్ల ద్వారా ఇసుక తీసుకొస్తున్నానని చెప్పి అధిక ధరలకు బహుళ అంతస్తుల భవనాలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు మరి ఇదంతా జరుగుతున్న అధికారులు ఏం చేస్తున్నట్టు? ఇదంతా అధికారులకు తెలిసే జరుగుతుందా లేక తెలియక జరుగుతుందా తెలిసినా కూడా నిమ్మకు నీరెత్తినట్టుగా ఎవరిస్తున్నారా ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి ఇసుక ట్రాక్టర్లు అతివేగంతో రావడం వలన విద్యార్థుల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉంది ఎన్నిసార్లు చెప్పినా ఇసుక డ్రైవర్లు పట్టించుకోవడం లేదు ఒకరికొకరు పోటీపడి మరి ట్రాక్టర్లను విన్యాసాలు చేస్తున్నారు నిన్న రాత్రి సిద్దిపేట నుండి హనుమకొండ వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఒక ఎస్కే ట్రాక్టర్ ఢీ కొట్టింది అయితే హుటాహుటిన చేరుకొని పరార్ అయింది మరి ప్రజలకు ఇలా ఇసుక ట్రాక్టర్ల వ్యవహారం నడుస్తుంటే ప్రజల ప్రాణాలకు ఎక్కడ రక్షణ అని హుస్నాబాద్ ప్రజలు అడుగుతున్నారు అయితే ఇలా రోజుకు ఒక యాక్సిడెంట్ జరుగుతున్న ఇసుక మాఫియా ఆగడాలు మాత్రం ఆగడం లేదు అధికారులు కూడా కనీసం వారిని విచారించడం లేదు వారికి ప్రభుత్వ పరిమిషన్ ఉందా లేక నిజంగా ఇసుకను ఇందిరమ్మ ఇళ్లకే తరలిస్తున్నారా అని తగిన పరిశీలన చేయడం లేదు మరి ప్రకృతి వనరుల బీభత్సం జరుగుతుంటే అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారు అని హుస్నాబాద్ ప్రాంత ప్రజలు అడుగుతున్నారు ఇస్కాంత ఇసుక మాఫియా దోచేస్తుంటే మరి ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక ఎక్కడి నుంచి వస్తుంది అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు రెవెన్యూ అధికారులకు ఇవేమీ కనిపించడం లేదా ఎంతమందికి టోకెన్లు ఇచ్చారు ఆ టోకెన్ల ప్రకారం ఇసుక పంపిణీ జరుగుతుందా లేదా ఇసుక బకాసురులు బయట అమ్ముకుంటున్నారా అని విచారణ చేయవలసిన బాధ్యత ఎవరిది ప్రతిరోజు నిత్యం రోడ్లపైకి విపరీతంగా ట్రాక్టర్లు వచ్చి ప్రజలను ఇబ్బంది పెడుతున్న అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు దీనిపై పై అధికారులు కూడా ఆలోచన చేయాలని హుస్నాబాద్ ప్రాంత పట్టణ ప్రజల కోరుకుంటున్నాను అంతేకాకుండా అధికారులు అంతా చూస్తుండగా దర్జాగా పట్టణ ప్రాంతంలో నడిబొడ్డున ఇక్కడ ట్రాక్టర్లు పెద్దపెద్ద బహుళ అంతస్తుల భవనాల ముందు పోస్తున్న అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని విమర్శ ఉంది కానీ అవేమీ అధికారులు పట్టించుకోవడం లేదు ఇకనైనా అధికారులు మేల్కొని ఇసుక మాఫియా ఆగడాలను అరికట్టి నిజమైన ఇందిరమ్మ లబ్ధిదారులకు తక్కువ ధరలో ఇసుకను అందించి మాఫియా పై చర్యలు తీసుకొని ప్రజల యొక్క ఆకాంక్షల అనుగుణంగా పకృతి పర్యావరణాన్ని కాపాడుతారని ఆశిద్దాం



# అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల, ఆకస్మిక తనిఖీ: కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## పౌష్టికాహారం అందిస్తూ.. పాఠాలు బోధించాలి



వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/రాజన్న సిరిసిల్ల జిల్లా: అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తూ పాఠాలు బోధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల, బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లల హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందిస్తున్న కోడిగుడ్లు, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. పిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ పాఠాలు బోధించాలని సూచించారు. అనంతరం స్థానిక ప్రాథమిక పాఠశాలలో తరగతులను పరిశీలించారు. స్కూల్ లో ప్రధానోపాధ్యాయుడు విధులకు హాజరు కాకపోవడంతో పరిశీలించి, విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్ ను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.

# సమాజ అభివృద్ధికి పాటుపడుతున్న పాత్రికేయులు

## లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ గవర్నర్ వెంకటేశ్వరరావు




రాయికల్ , వాయిస్ టుడే : ప్రజలకు ప్రభుత్వానికి స్వచ్ఛంద సంస్థలకు వారధిగా పనిచేస్తు సమాజ అభివృద్ధికి పాత్రికేయులు పాటుపడుతున్నారని లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ (జేఏసీ) కార్యాలయానికి అందించిన వాటర్ డిస్పెన్సరీ ని పాత్రికేయులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమస్యలను గుర్తించి వార్త రూపంలో క్రూడీకరించి అటు ప్రభుత్వానికి అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి మార్గదర్శకులు అవుతున్నారని పాత్రికేయులను కొనియాడారు. లయన్స్ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను వార్తగా మలిచి ప్రజలకు చేరవేస్తూ మరింత మంది సేవ చేసేందుకు ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్, కోశాధికారి కట్ల నర్సయ్య, మాజీ జడ్ సిలు మ్యాకల రమేష్, బత్తిని భూమయ్య, క్లబ్ సభ్యులు దాసరి గంగాధర్, కొమ్ముల ఆది రెడ్డి, వాసం ప్రసాద్, కొత్తపెల్లి రంజిత్, బొడ్గం అంజిరెడ్డి, నవీన్, ఏలిగేటి అనిల్, గంట్యాల ప్రవీణ్, బెక్కం తిరుపతి, జిల్లాల సూర్యం రెడ్డి, సాంబారు శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షులు వాసవి రవి, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగన్, పాత్రికేయులు సింగిడి శంకర్, చింతకుంట సాయికుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాడు ఇందిరాగాంధీ ప్రకటిత ఎమర్జెన్సీ.... నేడు మోడీ అప్రకటిత ఎమర్జెన్సీ...

## సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



సూర్యాపేట: ఆనాటి కాంగ్రెస్ పార్టీ దేశంలో ఎమర్జెన్సీని ప్రకటిస్తే, నేడు మోడీ పాలనలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలవుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. కాంగ్రెస్ ఎమర్జెన్సీ విధించినప్పుడు మొత్తం ప్రజాస్వామిక హక్కులన్నింటిని కాల రాసిందని కార్మిక సంఘాల నాయకులు అందరిని నిర్బంధించారని అన్నారు. సమ్మెలు చేయవద్దంటూ హకు%శీ% జారీ చేసిందని పేర్కొన్నారు. ప్రతిపక్ష నాయకులందరినీ జైల్లో పెట్టారని గుర్తు చేశారు. నిరసన కార్యక్రమాలను ఉక్కుపాదంతో అణచివేసే చర్యలకు పాల్పడిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు పెద్ద ఎత్తున తిరుగుబాటు చేసి కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారని, నాడు జరిగిన ఎన్నికల్లో ఓడించారని పేర్కొన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న బిజెపి ఈ సందర్భంగా నిరసన కార్యక్రమానికి పిలుపుని గుర్తు చేశారు. బిజెపి రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. రాజ్యాంగ హక్కులను కాల రాసిందని అన్నారు. ప్రజాస్వామిక హక్కులను నిరాకరిస్తుందని అన్నారు. లౌకికత్వానికి వ్యతిరేకంగా మతోన్మాద రాజకీయాలను నడిపిస్తుందని విమర్శించారు. సామాజిక న్యాయానికి భిన్నంగా అసమానతలు పెంచి పోషిస్తుంది అన్నారు. జర్నలిస్టులను జైలలో పెట్టిందని పేర్కొన్నారు. విద్యార్థి ఉద్యమ నాయకులను జైల్లో పెట్టి ఉప చట్టం కింద నిర్బంధించిందని అన్నారు. ప్రతిపక్ష నాయకుల మీద రాజ్యాంగ సంస్థలను ఉపయోగించి అక్రమ కేసులు బనాయించి జైలు పాలు చేయడం వంటి ప్రజాస్వామిక చర్యలను కొనసాగించిందని అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఈనాడు బిజెపి అప్రకటిత ఎమర్జెన్సీని ప్రకటించిందని తెలిపారు. ఆనాడు కాంగ్రెస్ ఎమర్జెన్సీని ప్రకటించినప్పుడు ఆర్ఎస్ఎస్ నాయకులు ఇందిరాగాంధీకి మద్దతు ఇచ్చారని గుర్తు చేశారు. ఆనాడు కాంగ్రెస్కు ఇందిరా గాంధీకి అనుకూలంగా ఆర్ఎస్ఎస్ ఎవ్వరించిన తీరును ఆనాడే సుబ్రమణ్య స్వామి బయట పెట్టారని పేర్కొన్నారు. హిట్లర్ వారసత్వంతో కూడిన బిజెపి ఈనాడు కూడా ప్రజా ఉద్యమాలను అణచివేస్తుందని విమర్శించారు. చర్చలకు సిద్ధంగా ఉన్నామని ప్రకటిస్తున్న మావోయిస్టులను ఆపరేషన్ చంపి వేస్తుందన్నారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మతోన్మాద భావాలతో మతోన్మాద రాజకీయాలను కొనసాగిస్తుందన్నారు. ఆనాడు ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ప్రజలు ఎట్లాగైతే పోరాటం చేశారో ఇప్పుడు అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగిస్తున్న బిజెపి నియంతృత్వ నయా పాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.



# కూరగాయల రైతులను ఆదుకోండి: వై వి.

కోదాడ/నడిగూడెం, జూన్ 25 (వాయిస్ టుడే ప్రతినిధి) వ్యవసాయ, ఉద్యానవన శాఖలో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేసి, పండ్ల తోటలు, కూరగాయలు వేసే రైతులకు, సబ్సిడీలు అందించి ప్రోత్సహించాలని పండ్లతోటల రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏనుగుల వీరాంజనేయులు కోరారు. బుధవారం మండల కేంద్రంలో దున్న రవి సాగు చేస్తున్న పందిరి కూరగాయల సాగును రైతుతో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇస్తున్న సబ్సిడీలు తగ్గిస్తూ ,దేశానికి ఎన్నెముకైనా రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైనయని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం రుణమాఫీ ,రైతు భరోసా, అనేక వాగ్దానాలు ఇచ్చి, రుణమాఫీ చేయకుండా షరతులు విధించి, రైతు భరోసా పాతవి, ఇవ్వకుండా చేతులు దులుపుకుందని,ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ ఉద్యానవన శాఖలలో ఖాళీ పోస్టులను భర్తీ చేసి, నిలిపివేసిన పలసాగర్ పథకాన్ని వర్తింపజేసి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.

# 29వ తేదీన కోడెల పంపిణీ కార్యక్రమం

## అర్హులైన రైతులు సంబంధిత పత్రాలతో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి

## ఆలయ ఇన్చార్జి ఈవో రాధాబాయి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి



వాయిస్ టుడే ప్రతినిధి వేములవాడ రాజన్న సిరిసిల్ల జిల్లా: ఈ నెల 29వ తేదీన వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలలో కోడెలను పంపిణీ చేయనున్నట్లు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఇన్చార్జి ఈవో రాధాబాయి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడ తిప్పాపూర్ గోశాలలోని 250 కోడెలను ఆదివారం ఉదయం పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా రైతులు అర్హులని స్పష్టం చేశారు. కోడెల కోసం అర్హత కలిగిన రైతులు జిల్లా వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన రైతులు పట్టాదారు పాస్ బుక్ ఆధార్ కార్డ్ మొదలగు సంబంధిత ధ్రువ పత్రాలతో ఈ వెబ్సైట్ https://rajannasircilla.telangana.gov.in%లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. కోడెలు పంపిణీ చేసే రోజున రైతులు ఆన్లైన్లో నమోదు చేసిన ఆయా సర్టిఫికెట్లు పత్రాలు వెంట తీసుకురావాలని తెలిపారు. అర్హులైన రైతులకు మాత్రమే జియో ట్యాగింగ్ కలిగి ఉన్న కోడెలను పంపిణీ చేయనున్నామని స్పష్టం చేశారు. జియో ట్యాగింగ్ ఉన్న కోడెలు, వెబ్సైట్ లో రైతుల వివరాలు నమోదు చేయడంతో జీవాలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణను పరిశీలించవచ్చునిస్పష్టం చేశారు. కోడెలను తీసుకువెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా పక్కాగా చూసుకోవాలని సూచించారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/ రాజన్న సిరిసిల్ల జిల్లా: వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గొర్రె రాజవ్వ-మైసయ్యలకు చెందిన ఇల్లు సోమవారం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదాన్ని గురికాగా బుధవారం బాధిత కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. ముందుగా ప్రమాదం జరిగిన ఇంటిని పరిశీలించి రాజవ్వ కుటుంబ సభ్యులతో ఆయన మాట్లాడారు. ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం కావడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. వారి వెంట మండల అధ్యక్షుడు గోస్కుల రవి, సీనియర్ నాయకులు ఏస తిరుపతి, గడ్డం హన్మండ్లు, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లేశం, గ్రామశాఖ అధ్యక్షులు తీగల శ్రీనివాస్, పసుల అంజి, సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, గ్రామస్తులు స్థానికులు ఉన్నారు




# చిత్రలేఖనం పోటీల నిర్వహణ

## మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా-అవగాహన వారోత్సవాలలో భాగంగా విద్యార్థుల కు పరీక్ష నిర్వహణ

## విద్యార్థి దశ నుండి డ్రగ్స్ పైన అవగాహన కలిగి ఉండాలి - వేములవాడ రూరల్ ఎస్ ఐ అంజయ్య

వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/రాజన్న సిరిసిల్ల జిల్లా: మాదక ద్రవ్యాలా దుర్వినియోగం అక్రమ రవాణా- అవగాహన వారోత్సవాలలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ శ్రీ మహేష్ బి గితే ఆదేశాల మేరకు వేములవాడ రూరల్ మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాల యందు విద్యార్థుల చే చిత్రలేఖనం పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల గురించి వాటి వల్ల జరిగే నష్టం గురించి విద్యార్థి దశ నుండి మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన కలిగి ఉంటే వాటి జోలికి వెళ్లకుండా వారితో పాటు వారి చుట్టుప్రక్కల వున్నవారికి కూడా అవగాహన కలిపిస్తారు తద్వారా ప్రతీ ఒక్కరికి అవగాహన ఏర్పడుతుంది.మాదక ధృవ్యాల గురించి ఏదైనా సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ 1908 నెంబర్ కి సమాచారం ఇవ్వచ్చు అని తెలిపారు.



# బుచ్చయ్య సార్ మృతికి విద్యార్థుల శ్రద్ధాంజలి

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కిషన్ దాస్ పేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నాలుగు దశబ్దాల పాటు పనిచేసి రిటైర్డ్ అయి మంగళవారం అనారోగ్యం తో మృతి చెందిన బుచ్చయ్య సార్ మృతి పట్ల పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు అతడి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజు యాదవ్ మాట్లాడుతూ తాను పనిచేసిన పాఠశాల కు ఏకంగా ఇక్కడి ప్రజలు బుచ్చయ్య సార్ బడి అంటే గుర్తు పట్టే విధంగా సర్కార్ బడిని తీర్చిదిద్దారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సంపత్, ప్రశాంత్ నరేష్, విద్యార్థులు పాల్గొన్నారు.




## మీలా సత్యనారాయణ సూర్యాపేట అభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివి.....

### సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

సూర్యాపేట: సూర్యాపేట పట్టణ అభివృద్ధికి ప్రముఖ వ్యాపారవేత్త, మాజీ మున్సిపల్ చైర్మన్ నీల సత్యనారాయణ చేసిన కృషి మరువలేనిదని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో సుధాకర్ పి వి సి ప్రధాన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుధాకర్ పివిసిని సూర్యాపేటలో స్థాపించి వేలాది మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధిని కల్పించారని అన్నారు. సూర్యాపేట పట్టణానికి రెండుసార్లు మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికై అవినీతి లేని పాలన చేశారని అన్నారు. సిపిఎం పార్టీ నిర్వహించే అనేక ప్రజా పోరాటాలకు, తన వంతు ఆర్థిక హార్దిక సహాయ సహకారాలు అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలోసుధాకర్ పివిసి ఎండి మీలా మహాదేవ్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కోట గోపి, సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయి కుమార్ పాల్గొన్నారు.



## గన్నవరంలో ఈ నెల 27 న మహాత్మా గాంధీ, స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాల ఏర్పాటుకు శంకుస్థాపన

గన్నవరం : గన్నవరం నడిబొడ్డున ఉన్న గాంధీ బొమ్మ సెంటర్లో జాతిపిత మహాత్మా గాంధీ, తెలుగు వారి ఆరాధ్య దైవం స్వర్గీయ ఎన్టీఆర్ ల నూతన కాంస్య విగ్రహాల ఏర్పాటుకు శంకుస్థాపన చేయనున్నట్లు ఎండివో స్వర్ణలత తెలిపారు. ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్ నుండి పోలీస్ స్టేషన్ వరకు రహదారి విస్తరణ చేపట్టిన సంగతి పాఠకులకు తెలిసిందే. రహదారి విస్తరణలో భాగంగా గాంధీ బొమ్మ సెంటర్ ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ఎన్టీఆర్ మహాత్మా గాంధీ విగ్రహాలను పక్కకు జరిపి కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. గాంధబొమ్మ సెంటర్లో ఈ విగ్రహాలకు దిమ్మల నిర్మాణానికి నెల 27వ తేదీ ఉదయం 9:30 గంటలకు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చేతుల మీదుగా శంకుస్థాపన నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. గన్నవరం నియోజకవర్గ ప్రతిష్టను మరింత ఇనుమడింపజేసే విధంగా ఈ విగ్రహాల ఏర్పాటును అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ ప్రజలు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు ప్రతి ఒక్కరూ పాల్గొనవలసిందిగా టీడీపీ నాయకులు పిలుపునిచ్చారు.

## జర్నలిస్ట్‌లకు వెంటనే డబుల్ బెడ్ రూమ్‌లను కేటాయించండి

### బీజేపీ సిద్ధిపేట్ జిల్లా కౌన్సిల్ మెంబర్ : పైడిపెల్లి పృథ్విరాజ్ గౌడ్



భీమదేవరపల్లి, జూన్ 25,( వాయిస్ టుడే ప్రతినిధి)బీ భీమదేవరపల్లి మండలం లో జర్నలిస్ట్ లకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ లను కేటాయించాలి రాష్ట్ర ప్రభుత్వం తీసుకువస్తున్న డబుల్ బెడ్ రూమ్. హెల్త్ కార్డులను. ఉచిత విద్య పథకాలను జర్నలిస్ట్ కుటుంబాలకు సైతం ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేసినారు. ఆనాడు ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించింది జర్నలిస్టులే కావున రక్షణ సంక్షేమం బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మండలంలో చీమ చెటుక్కు మన్న స్పందిస్తూ ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తున్న జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలని కోరడం జరిగింది . మన ప్రాంతం లో మంత్రి పొన్నం ప్రభాకర్ చోరువా తీసుకొని జర్నలిస్ట్ లందరికి న్యాయం చెయ్యాలని డిమాండ్ చేసినారు.

## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో మాజీ సీఎం కొణిజేటి రోశయ్య కోడలు సుహాసిని ప్రత్యేక పూజలు

చేవెళ్ల.. జూన్ 25(వాయిస్ టుడే)శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం కొణిజేటి రోశయ్య కోడలు సుహాసిని స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కొనిజేటి సుహాసిని మాట్లాడుతూ స్వామి వారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. స్వామివారి దయతో అందరూ బాగుండాలని ఆమె కోరుకున్నారు. ఆలయ అధ్యక్షుడు, సదానందం గౌడ్, చైర్మన్ గోపాల్ రెడ్డి ఆమెను స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సాయి శివ, దర్శన్ గౌడ్, అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాట స్ఫూర్తితో నేడు మతోన్మాద వ్యతిరేక పోరాటం

**అప్రకటిత ఎమర్జెన్సీ నేటి మోడీ పాలన.**

**ప్రజాస్వామ్యాన్ని కాలరాసిన ఎమర్జెన్సీ.**

**మచ్చవెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి.**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 25బీ భారత దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ ఇందిరా గాంధీ ప్రభుత్వం ఎమర్జెన్సీ ప్రకటించిందని, నేడు అప్రకటిత ఎమర్జెన్సీ ని మోడీ ప్రభుత్వం అమలు చేస్తోందని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు విమర్శించారు, బుధవారం నాడు మంచికంటి భవన్ లో 50ఏళ్ళ ఎమర్జెన్సీ, ప్రజాస్వామ్యం, నేటి సవాళ్లు అనే అంశం పై జిల్లా సదస్సు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు అద్యక్షతన జరిగింది, ఈ సదస్సులో ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాట స్ఫూర్తితో నేడు మతోన్మాద వ్యతిరేక పోరాటం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు,

జూన్ 25 నాటికి సరిగ్గా 50 సంవత్సరాల క్రితం దేశంలో ఎమర్జన్సీ ప్రకటించబడింది. అర్థరాత్రి దేశంలో ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు లక్ష 13 వేల మందిని ప్రభుత్వం అరెస్టు చేసినట్లు పత్రికల్లో వార్తలొచ్చాయి. ఇందులో కార్మిక యూనియన్ల నాయకులు, విద్యార్థి నాయకులే ఎక్కువగా ఉన్నారు.పార్లమెంటులో సిపిఎం నాయకులు ఎకె గోపాలన్ ప్రజాస్వామ్యాన్ని ఇందిరా ప్రభుత్వం కాలరాసిందని విమర్శించారు ,డిల్లీ జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ లో ఎస్ఎఫ్ఐ నాయకులు సీతారాం ఏచూరి ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ ని ధైర్యం గా ఎదురించిన నాయకుడు న్నారు,మన రాష్ట్రంలో హైదరాబాద్‌లో హెచ్ఎంటి, ఇసిఐఎల్, ఐడిపిఎల్ పరిశ్రమల్లో అనేక మంది నాయకులను రాజమండ్రి జైలుకు పంపారు.ఖమ్మం లో 15 మంది ఎస్ఎఫ్ఐ నాయకులు పోలీసుల కంట పడకుండా కార్యకలాపాలు సాగించారు. దేశంలో మొరార్జీ దేశారు, జయప్రకాశ్ నారాయణ లాంటి ప్రముఖుల్ని అరెస్టు చేసింది. నాడు రైల్వే కార్మికుల సమ్మెలో కార్మికుల కుటుంబాలు ఉంటున్న రైల్వే క్వార్టర్లకు మంచినీరు, విద్యుత్తు లాంటి సదుపాయాలు సైతం తొలగించారు. 18 లక్షల మంది కార్మికుల మీద తీవ్ర నిర్బంధం సాగింది. ఈ సమ్మెలో పోలీసుల కంట పడకుండా కార్మికుల సమ్మెకు అనేక మంది సహాయం చేశారు. సిపిఐ నాయకులు ఈ సమ్మెను బలపర్చకపోగా, ప్రభుత్వాన్ని సమర్ధించారు. అలాగే ఎమర్జెన్సీని వ్యతిరేకించనందున వారెవ్వరూ అరెస్టు కాలేదు. ప్రభుత్వ మిత్రులుగా ఉండిపోయారు.

1967 అసెంబ్లీ ఎన్నికల్లో 8 రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓడిపోవడం, కేరళ, బెంగాల్ లాంటి రాష్ట్రాల్లో కమ్యూనిస్టులతో కూడిన ఐక్య సంఘటన ప్రభుత్వాలు ఏర్పడటం, దేశంలో కాంగ్రెస్ ఏకపక్ష పాలనకు గండిపడింది. భూములు, భూపంపకం, కార్మికుల హక్కులు, అలాగే రాష్ట్రాలు, రాష్ట్రాల హక్కులు ముందుకొచ్చాయి. బెంగాల్‌లో సిద్ధార్థ శంకరరారు సెమీ ఫాసిస్ట్ టెర్రర్‌ను సిపిఐ(ఎం) ఎదిరించి పోరాడింది. ఇది పాలకవర్గ వ్యతిరేక శ్రేణుల్ని




ఉత్సాహపరిచింది. ఈ సమయంలోనే తమిళనాడులో అన్నాదురై ఆధ్వర్యంలో డిఎంకె ప్రభుత్వం ఏర్పడింది. రాష్ట్రాల్లో ప్రాంతీయ అభిరుచులకనుగుణంగా పాలన లేకపోవడంతో అసంతృప్తి వెల్లువెత్తింది. దీనికి తోడు గుజరాత్, బీహార్ రాష్ట్రాల్లో విద్యార్థి ఉద్యమాలు ప్రజాస్వామిక హక్కులను ముందుకు తెచ్చాయి. బీహార్‌లో మరో తీరులో విద్యార్థి ఉద్యమం సంపూర్ణ విప్లవం నినాదాన్ని లేవనెత్తింది. అందులోని కొన్ని అంశాలు అంగీకారం కాకపోయినా, ఉపాధి, విద్యావకాశాలు ప్రధానంగా ముందుకొచ్చాయి. ఈ ఉద్యమానికి అదే పునాదిగా నిలిచింది.

రాష్ట్రంలో జలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా ఉండి ప్రజలపై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించారు. ఖమ్మంలో సిపిఐ(ఎం) నాయకులు డాక్టర్ వై.ఆర్.కె.ని అరెస్టు చేశారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో ఎమర్జెన్సీలో మార్క్సిస్టుల మీద పగబట్టి వ్యవహరించింది. డాక్టర్ వై.ఆర్.కె ని ఎమర్జెన్సీలో అందరినీ వదిలిన 6 నెలల తరువాతే విడిచిపెట్టింది. కేంద్ర మంత్రి కొత్త రఘురామయ్య ఆనాడు గుంటూరులో 'ఇందిరే కాంగ్రెస్, కాంగ్రెస్సే ఇందిర' అని భుజకీర్తులివ్వడంతో ఎమర్జెన్సీ పాలన ఆగలేదు. సంజయ్ గాంధీ యువజన కాంగ్రెస్ నాయకుడుగా దేశమంతా సభల్లో పాల్గొంటూ హెలిక్యాప్టర్‌లో తిరుపతి, గూడూరు, గుంటూరు, కొత్తగూడెం సభలకు హాజరయ్యారు. ఎస్ఎఫ్ఐ ఎమర్జెన్సీని ఎదిరించి పోరాడిన తీరు అనేక మంది యువతీయువకులను బాగా ఆకర్షించింది. 14 మాసాల పాటు ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా పని నడిచింది,

దేశంలో 18 లక్షల మంది రైల్వే కార్మికులు నెలరోజులకు పైగా చేసిన సమ్మె రాష్ట్రంలో ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాటానికి దోహదపడింది. అటు బెంగాల్, కేరళ రాష్ట్రాలతో పాటు నిర్బంధాన్ని సవాలు చేసి రాష్ట్రంలో పలువురు పోరాటంలో నిలబడ్డారు. ఆనాడు కార్మిక ఉద్యమాలు, కమ్యూనిస్టులు, నికరంగా నిలబడి ఎమర్జెన్సీని ఎదిరించి పోరాడిన తీరు యువతీ యువకులను బాగా ప్రభావితం చేసింది.

ఇప్పుడు ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాటమంతా తమ ద్వారానే జరిగినట్టుగా బిజెపి ప్రకటిస్తోంది. ఎమర్జెన్సీ రాజ్యాంగంపై నల్లని మచ్చ అని నరేంద్ర మోడీ ప్రకటించాడు. రాజ్యాంగాన్ని పరిరక్షించడంలో తాము ముందున్నట్లుగా ప్రకటించారు. జాతీయోద్యమంలో ఏ రకమైన పాత్ర లేని ఆర్ఎస్ఎస్ మతోన్మాదులు చరిత్రను తిరగ రాసే ప్రయత్నాలను ఎలా చేశారో, అలాగే ఎమర్జెన్సీలో తమ పాత్రను తిరగరాయడానికి ప్రయత్నిస్తున్నారు. వాస్తవంగా నాడు కార్మికులు, విద్యార్థులు, వామపక్ష వాదులే ప్రధాన ప్రతిఘటనదారులు.

యాభయ్యేళ్ళ అనంతరం ఎమర్జెన్సీ చీకటి పాలన గుర్తు చేసుకుంటే, అంతకంటే మరింత ప్రమాదకరమైన పరిస్థితి నేడు బిజెపి పాలనలో కొనసాగుతున్నది, పదేళ్ళు విచారణ లేకుండా నిర్బంధించే పరిస్థితి దాపురించింది. 370 అధికరణం రద్దు అయి జమ్ము కాశ్మీర్, లడక్ లాంటి ప్రాంతాల్లో ప్రజాస్వామ్యం మృగ్యం అయ్యింది. మత విద్వేషాన్ని రెచ్చగొట్టి దేశ సమైక్యత మీద విశ్వాసాన్ని దెబ్బ తీస్తోంది. గో సంరక్షణ పేరుతో ఆర్ఎస్ఎస్ మూక దాడులు పేట్రేగి పోతున్నాయి.దేశంలో ఇదివరకు ఎన్నడూ లేని స్థాయిలో అస్తిత్వ రాజకీయాల ప్రాతిపదికన పరమత ద్వేషాన్ని రెచ్చగొట్టడం, సాటి పౌరుల్ని పరాయివారుగా పాలకులే చిత్రించడం సాగిపోతున్నది. ఉగ్రవాద చర్యలను అరికట్టే / శిక్షించే అంశాన్ని వదిలిపెట్టి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పరమత సహనం కోరే వారిని మన దేశం నుండి పాకిస్తాన్ పంపాలని చెప్పే స్థాయికి వచ్చింది ఈ విద్వేష ప్రచారం. ప్రజల చేత ఎన్నిక చేయబడిన రాష్ట్ర ప్రభుత్వాల బిల్లులను గవర్నర్ వ్యవస్థ నిరవధికంగా తొక్కిపెట్టడాన్ని సుప్రీంకోర్టు తీర్పులో ప్రశ్నించింది. ఇది రాష్ట్రాల హక్కులకు ఊరటనిచ్చింది. ప్రెసిడెన్సియల్ రిఫరెన్స్ పేరుతో సుప్రీంకోర్టు స్వతంత్రతను నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. రాజ్యాంగాన్ని సవరించే అధికారం పార్లమెంట్‌కు వున్నా రాజ్యాంగ మౌలిక స్వభావాన్ని మార్చకూడదని రాజ్యాంగం పేర్కొన్నది. దీన్ని సైతం సహించే స్థితిలో కేంద్రం లేదు. రైతుల ప్రయోజనాలను బలిపెట్టి కార్పొరేట్ లాభాలకు వీలుగా చట్టాలు రుద్దడానికి ప్రయత్నాలు చేసింది. 1926 బ్రిటీషు కాలంలో పోరాడి సాధించుకున్న సమ్మె హక్కు చట్టాన్ని లేబర్ కోడ్‌ల పేరుతో అత్యంత నిరంకుశంగా రద్దు చేసింది. సంఘం పెట్టుకోవడం, యజమానితో బేరసారాలు ఆడటం, ఆఖరికి సమ్మెకు సిద్ధం కావటం. అన్నింటినీ నేలరాసేస్తుంది ఈ ప్రభుత్వం. ఒక రోజు సమ్మె చేస్తే 8 రోజులు జీతం కోత విధిస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే భారతదేశం అన్న భావననే విషపూరితం చేసి, హిందూత్వను చొప్పిస్తున్నది. దళితులు, గిరిజనులు మనువాద భావజాలం కింద నలిగిపోతున్నారు. నేడు మతోన్మాద బిజెపి దుష్ట పాలనను తిప్పికొట్టడమే 50 యేళ్ల ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాట మనకిచ్చే స్ఫూర్తి అన్నారు.

రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యం జ్యోతి మాట్లాడుతూ నాటి ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాట స్ఫూర్తితో నేటి మతోన్మాద,కార్పొరేట్ రాజకీయాలు, అప్రకటిత ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ రవికుమార్,భూక్యా రమేష్, నాయకులు తులసిరాం,సందకూరి లక్ష్మి,సత్య,ప్రమోద్,మాధవి, కే హెచ్ ప్రసాద్,రాజారావు, వై వెంకటేశ్వర్లు,సక్రం ,పద్మ,రాములు తదితరులు పాల్గొన్నారు.



## పేద కుటుంబాలకు వివాహాలకు ఆర్థిక సహాయం అందించడమే కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్...

చేవెళ్ల... జూన్ 25(వాయిస్ టుడే)శంకర్ పల్లి పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో శంకర్ పల్లి పట్టణం మరియు మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన 22లక్షల కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. అనంతరం శంకర్ పల్లి మున్సిపాలిటీ మరియు మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన 9లక్షల విలువ గల 23 చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మొహరం పండుగకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీ ఆహ్వానించిన, ముజావర్ షేక్ సైదా



హుజూర్ నగర్ జూన్ 25( వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణం లో ఈ నెల 26 నుంచి ప్రారంభం కానున్న మొహరం (పీర్ల పండుగ) కు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి ని మరియు కోదాడ శాసనసభ్యులు శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డిని హుజూర్ నగర్ పట్టణంలో లో పెద్ద ఎత్తున జరిగే మొహరం పండగనూ ప్రారంభించాల్సిది గా మొదటి ఆహ్వాన పత్రిక ను ముజవార్ షేక్ సైధా హైదరాబాదులోని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నివాసంలో అందజేయటం జరిగింది అనంతరం పండగ కరపత్రాలను వారి చేతుల మీదగా విడుదల చేయటం జరిగింది . ఈ కార్యక్రమం లో మొయిన్ ముజావర్, నాగుల్ మీరా ముజావర్ ,మీరా పాషా ముజావర్ మరియు హుజూర్ నగర్ గౌడ్ సొసైటీ అధ్యక్షులు వల్లపు దాస్ కృష్ణ గౌడ్ తదువురు పాల్గొన్నారు.




## నిన్న వాయిస్ టుడే దినపత్రికలో వచ్చిన కథనాన్ని స్పందించిన మండల విద్యాధికారి

### పాఠశాలలో సరైన సౌకర్యాలు లేవని పాఠశాలపై తదుపరి చర్యలు తీసుకుంటామని నివేదిక తయారు చేసిన మండల విద్యాధికారి

వాయిస్ టుడే ప్రతినిధి జూన్ 25 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని పలు పాఠశాలలపై వచ్చిన ఆరోపణలను నిన్న వాయిస్ టుడే దినపత్రికలో వచ్చిన వార్త కథనానికి స్పందించిన మండల విద్యాధికారి మనీలా హుటాహుటిన పాఠశాలలను సందర్శించి తనిఖీ చేయడం జరిగింది. అందులో భాగంగా పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ ను సందర్శించి పాఠశాలలో ని పరిస్థితిలపై చూడగా పైసౌకర్యం లేదని పిల్లలకు కిటికీలు సరిగా లేవని మరియు అధిక ఫీజులు మరియు పుస్తకాలు అమ్ముతున్నారని అంతేకాకుండా పిల్లలను ప్రైవేటు వాహనాల్లో ఇళ్లకు తరలిస్తున్నారని గ్రౌండ్ లేదని ఇలాంటి విషయాలపై ఎంఈఓ రిపోర్ట్ తయారుచేసి వారం రోజులలో సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలని లేని పక్షంలో విద్యా శాఖ నుండి చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. అయితే మండల విద్యాధికారి ఉపాధ్యాయుల అర్హతలు మరియు పిల్లలు ఎంతమంది ఉన్నారు వివిధ సౌకర్యాలపై ఆరా తీయడం జరిగింది అంతేకాకుండా మరొక పాఠశాల ఆల్ ఫోర్స్ స్కూల్ ను సందర్శించడం జరిగింది. అందులో భాగంగా పాఠశాలలో గ్రౌండ్ లేదని ఫైర్ సేఫ్టీ సంబంధించిన వస్తువులు లేవని మరియు పుస్తకాలు బుక్స్ అధిక ధరల విక్రయిస్తున్నారని నిర్ధారించుకొని తదుపరి చర్యలకై పై అధికారికి నివేదిక అందిస్తానని తెలుపడం జరిగింది. అంతేకాకుండా వారం రోజుల్లోగా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసుకొని పక్షంలో పాఠశాల యొక్క పర్మిషన్ రద్దు చేస్తామని మండల విద్యాధికారి హెచ్చరించడం జరిగింది. మరియు పాఠశాలలు పిల్లల నిష్పత్తి ప్రకారం అనగా పాఠశాల బస్సులో 40 మంది కంటే ఎక్కువ తీసుకపోకూడదు కానీ ప్రైవేట్ పాఠశాలలు ఒక్కొక్క వ్యాన్లు 100 మందిని తీసుకొని వెళ్తున్నారు మరి ఆర్టిఏ అధికారులు ఏం చేస్తున్నట్టు ఆర్టిఏ అధికారుల పర్యవేక్షణ ఉందా లేక వారికి తెలిసే ఇదంతా జరుగుతుందా అనే అనుమానం తల్లిదండ్రులు వ్యక్తం చేస్తున్నారు ఇదంతా జరుగుతున్న ప్రైవేట్ పాఠశాల పై చర్యలు తీసుకోవడం లేదు. మరి వీరి వెనుక ఎవరి హస్తముంది ఎవరు వీరి నడిపిస్తున్నారు అని గుసగుసలు వినబడుతున్నాయి ఇకనైనా అధికారులు మేల్కొని ప్రైవేట్ పాఠశాలపై చర్యలు చేపట్టి ప్రమాదాలు జరగకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే విధంగా మరియు పాఠశాలలో పుస్తకాల అమ్మడాన్ని టైర్లు బెల్టులు స్కూల్ డ్రెస్సులు అమ్మకం నిషేధించి ప్రజల యొక్క కష్టార్జితాన్ని నష్టం కాకుండా కాపాడాలని హుస్నాబాద్ ప్రాంత ప్రజలు కోరడం జరుగుతుంది అయితే ఇదంతా జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఈ సమస్యలకు పరిష్కారం చూపిస్తారని మండల స్థాయి అధికారులను కోరడం జరుగుతుంది.